నవతెలంగాణ

వరంగల్

సోమవారం | జూన్ 17, 2024 | www.navatelangana.com

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ జెడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో ఆదివారం 2002-2003 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య అధ్యక్షత నిర్వహించారు. విద్యార్థులు చదువు నేర్పిన గురువులను ముందుగా ఆత్మీయంగా సన్మానించారు. అనంతరం తమ చిన్ననాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకుని అందరూ భావోద్వేగానికి లోనయ్యారు. తర్వాత వారు పొందిన వత్తి, ఉద్యోగాలకు సంబంధించి ఒకరి నొకరు పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి, పూర్వ ఉపాధ్యాయులు శ్యాం,పార్వతి, వసంత, దిలీప్, రామ్మోహన్‌రావు, విద్యార్థులు రవి, రేణుక, కల్పన, కవిత, రాణి, శ్రీధర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా సివిల్స్ పరీక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

యుపిఎస్సీ సివిల్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఆదివారం జరిగిన ఈ పరీక్షలకు 4,730 మంది అభ్యర్థులకుగాను ఉదయం 2,637 మంది (55.75 శాతం), మధ్యాహ్నం 2,614 మంది అభ్యర్థులు (55.26 శాతం) హాజరయ్యారు. జిల్లాలో సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా జరిగాయి. ఆదివారం జరిగిన ఈ పరీక్షలను యుపిఎస్సీ సెంట్రల్ అబ్జర్వర్ హరిహరనాథ్, రాష్ట్ర పరిశీలకులు టిఎస్ఎన్పీడిసిఎల్ సిఎండి వరుణ్‌రెడ్డితో కలిసి ప్రిలిమినరీ పరీక్షలను పర్యవేక్షించారు.



భద్రకాళీని దర్శించుకున్న నూతన కలెక్టర్ సత్య శారదాదేవి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానాన్ని వరంగల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్య శారదాదేవి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన సత్య శారదాదేవికి ఆలయ ఈవో శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం వేద స్వస్తి మంగళ వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం కలెక్టర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు వేద పండితులు ప్రదీప్ కుమాం శర్మ, ముఖ్య అర్చకులు వెంకట నాగరాజ్ శర్మ, అర్చకులు రమేష్ శర్మలు మహాదాశీర్వచనం జరిపి వస్త్రాలు బహుకరించారు.

కలెక్టర్‌ను కలిసిన కమిషనర్

వరంగల్ జిల్లాల కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్య శారదాదేవిని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



పోస్టుకార్డులతో కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని పన్యా నాయక్‌తండా వాసులు తండాశివారులో నిర్మిస్తున్న ఈసి పౌల్ట్రీ ఫామ్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ ఆదివారం జిల్లా కలెక్టర్‌కు పోస్ట్ కార్డులతో వినతిపత్రాలు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోళ్లఫామ్ వల్ల రైతులు, ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని, నిబంధనలకు విరుద్ధంగా కోళ్ల ఫామ్ నిర్మించొద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్యా క్రాంతి, మాజీ ఎంపీటీసీ మాలోతు దేశిరాం, నాయకులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్, భూక్యా రవి, నూనావత్ కిషన్, నూనావత్ శంకర్, భూక్యా దేవుల, భూక్యా లక్పపతి, భూక్యా గోపాల్, భూక్యా బుచ్చన్న, భూక్యా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ కాలనీవాసుల ఆర్థికసాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇటీవల మండల కేంద్రంలో అనారోగ్యంతో మరణించిన కుండె సమ్మక్క కుటుంబాన్ని ఆదివారం ఆదర్శ కాలనీవాసులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.11వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీలో పలువురకి ఆదర్శంగా ఉంటూ ఎవరైనా ఆపదలో ఉంటే ఆదుకుంటున్నామని తెలిపారు. కాలనీలో ఎవరైనా మరణిస్తే తక్షణంగా ఆర్థికసాయం అందిస్తూ ఎంతో చేదోడు వాదోడుగా ఉంటూ అందరం ఐక్యంగా ఉండి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నామని తెలిపారు.కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.


సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణంలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ భవన నిర్మాణాన్ని ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు.ఈ భవనాన్ని అప్పటి ప్రభుత్వం సుమారు రెండు కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టిందని, పూర్తి కాకపోవడం వలన ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుని ఇక్కడ ప్రజలకు అందుబాటులో వుండేలా కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని రాంధన్‌తండాలో ఆదివారం విషాదం నెలకొంది. గుగు లోతు దేవేందర్ (35) తన వ్యవసాయ పొలంలో కరెంటు మోటార్ వద్ద వైర్లు సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌళిక వసతులకు రూ.9.29 కోట్లు

226 పాఠశాలల్లో పనులు పూర్తి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు సరికొత్త పథకాన్ని రూపొందించి అమలు చేస్తుంది. ఈ పథకంలో భాగంగానే ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేశారు. హన్మకొండ జిల్లాలో తొలి దశలోనే 270 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను నియమించారు. ఈ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు రూ.9.29 కోట్లు అవసరమని నిర్ణయించారు. ఇప్పటికే 2.32 కోట్లను ముందుగా విడుదల చేశారు. ఇప్పటికే 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు.

హన్మకొండ జిల్లాలో 508 ప్రభుత్వ పాఠశాలలుండగా తొలుత 270 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇవి కాకుండా కెజిబివి, టిఎస్ఎంఎస్, టిఎస్ఆర్ఐఐఎస్, యుఆర్ఎస్, పాఠశాలలు 16 వున్నాయి. హన్మకొండ జిల్లాలో 30 పాఠశాలల్లో అసలు విద్యార్థులే లేరు. 11 పాఠశాలలకు సొంత భవనాలు లేవు. అమ్మ ఆదర్శ కమిటీలను ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల తల్లులతో ఏర్పాటు చేశారు. ఈ కమిటీల నేతృత్వంలోనే మౌళిక వసతుల పనులు జరిపించాల్సి వుంది. జిల్లాస్థాయిలో జిల్లా మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. మండలం, గ్రామస్థాయిల్లోనూ ఈ కమిటీలను ఏర్పాటు చేశారు. గ్రామస్థాయిలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులతోనే కమిటీలను ఏర్పాటు చేసి, వారి నేతృత్వంలోనే ఈ పనులు చేయిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. పేరుకే ఈ కమిటీల నాయకత్వంలో పనులు జరుగుతున్నాయని చెబుతున్నారు తప్పా క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నంగా నడుస్తున్నాయి. గ్రామస్థాయిలో చిన్నా చితక కాంట్రాక్టర్లే ఈ పనులు చేస్తున్నారు. బిల్లులు మాత్రం అమ్మ ఆదర్శ కమిటీలకే చెల్లించనున్నారు.

ఆదర్శ కమిటీల నేతృత్వంలోనే..



బాలికలకు టాయిలెట్స్, తాగునీటి వసతి, మరమ్మతులు, టాయిలెట్ల ఆధునికీకరణ, విద్యుద్దీకరణ, పారిశుద్ధ్యం, సోలార్ ప్యానెల్స్, యూనిఫామ్స్ కుట్టించడం తదితర పనులు ఈ కమిటీల నేతృత్వంలో జరగాల్సి వుంది. అత్యవసరంగా రూ.25 వేలు వినియోగించుకునే అవకాశం ఈ కమిటీలకు వుంది. ఈ కమిటీలు రెండేళ్లపాటు కొనసాగుతాయి. ఈ కమిటీల నేతృత్వంలోనే ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలను ఏర్పాటు చేసుకున్నారు.

తొలి దశలో 270 పాఠశాలలు

హన్మకొండ జిల్లాలో తొలి దశలో 270 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు తొలుత రూ.9.29 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశారు. ముందస్తుగా రూ.2.32 కోట్లను విడుదల చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు. మరో 44 పాఠశాలల్లో ఈ పనులు పూర్తి చేయాల్సి వుంది.

44 పాఠశాలల్లో పూర్తి కాని పనులు

అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసిన తొలి దశలో మరో 44 పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు నేటికీ పూర్తి కాలేదు. ఒకవైపు తరగతులు ప్రారంభమైనా ఈ పనులు పూర్తికాకపోవడం గమనార్హం. నడికూడలో 6, హన్మకొండ, దామెర, ఎల్కతుర్తి, కమలాపూర్, శాయంపేట పాఠశాలల్లో 5 పాఠశాలల చొప్పున పనులు పూర్తికాలేదు. ఐనవోలు మండలంలో 4 పాఠశాలల్లో, ఆత్మకూరు మండలంలో 3 పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేయలేకపోయారు.

మండలం	అమ్మ ఆదర్శ పాఠశాలల సంఖ్య	పూర్తయిన పాఠశాలలు	పూర్తికాని పాఠశాలలు
1. ఆత్మకూరు	14	11	3
2. భీమదేవరపల్లి	20	19	1
3. దామెర	14	9	5
4. ధర్మసాగర్	24	22	2
5. ఎల్కతుర్తి	20	17	5
6. ఐనవోలు	18	14	4
7. హన్మకొండ	24	19	5
8. హసన్‌పర్తి	33	32	1
9. కమలాపూర్	23	18	5
10. కాజీపేట	17	16	1
11. నడికూడ	16	10	6
12. పరకాల	16	14	2
13.శాయంపేట	17	12	5
14. వేలేరు	14	13	1
మొత్తం	**270**	**226**	**44**

బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బదిలీపై వచ్చిన కలెక్టర్లు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ జిల్లా కలెక్టర్‌గా సత్యశారదా దేవి వరంగల్ కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఇఓ వాసంతి, ఆర్‌డిఓలు సీతం దత్తు, కృష్ణవేణి, ఎల్‌డి హవేలారాజు, డీసీవో సంజీవరెడ్డి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీటీ ఆర్ఓ అయూబ్ అలీ, బిసి వెల్ఫేర్ అధికారి పుష్పలత, తహశీల్దార్లు ఫణికుమార్, అబిద్ అలీ, నాగేశ్వర్‌రావు, ఇక్బాల్ తదితరులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సత్య శారదాదేవి తన కుటుంబసభ్యులతో కలిసి భద్రకాళి దేవాలయాన్ని సందర్శించి పూజలు చేశారు.

హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా పి. ప్రావీణ్య ఆదివారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, వెంకట్‌రెడ్డి, డిఆర్‌ఓ వై వి గణేష్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందచేసి అభినందించారు.

ములుగు కలెక్టర్ బాధ్యతల స్వీకారం

ములుగు జిల్లా కలెక్టర్‌గా వచ్చిన టిఎస్ దివాకర ఉదయం కలెక్టరేట్‌కు వచ్చి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనకు అడిషనల్ కలెక్టర్‌లు శ్రీజ,



మహేందర్‌జీ, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

మంత్రిని కలిసిన కలెక్టర్

ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను ములుగులోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పూలమొక్కను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

బ్యాంకు ఉద్యోగులకు పక్షాన పోరాడుతాం

యూబీఏఏయూ ఫస్ట్ బైనియల్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యూనియన్ బ్యాంక్ అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ ఫస్ట్ బైనియల్ కాన్ఫరెన్స్ హనుమకొండలోని ఓ ప్రైవేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ యూనియన్ రీజినల్ సెక్రటరీ సిహెచ్. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు టి. రవీంద్రనాథ్ కాన్ఫరెన్స్ ప్రారంభికులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్, చీఫ్ గెస్ట్‌గా వరంగల్ రీజనల్ హెడ్ సత్యం పలుగుల, అతిథిగా డిప్యూటీ రీజినల్ హెడ్ ఏ. మహేష్, పి. శ్రీరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్ మాట్లాడుతూ వరంగల్ రీజియన్ లోని సభ్యులందరూ కలిసి పాల్గొని ఈ మహాసభను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. బ్యాంకులు నష్టాల్లో ఉన్నాయని, ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించినప్పటికీ నేడు ఉన్న పరిస్థితులలో అన్ని బ్యాంకులు కూడా లాభాలలో కొనసాగుతున్నాయని అన్నారు. వ్యాపారవేత్తలు వేలాది కోట్ల రూపాయలు అప్పుగా తీసుకొని మొండి బకాయిలుగా చెల్లించలేకపోతున్నారు వాటి వసులుకు ప్రత్యేకమైన చట్టాలు లేకపోవడం వల్ల ప్రజాధనం కొంతమంది



చేతుల్లో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడింది ఈసారి ప్రతిపక్షం కూడా బలంగా ఉండడం వల్ల ప్రభుత్వాలు తీసుకునే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రతిపక్షాలు ఎండ గట్టేందుకు ఆస్కారం ఉందన్నారు. బ్యాంకులలో ఇప్పటికీ లక్షలాది ఖాళీలు ఉన్నాయని, వాటిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. యూనియన్ బ్యాంక్ అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ ఇప్పుడు ఉద్యోగుల పక్షాన కొట్లాడుతూ వారి హక్కుల సాధన కోసం ముందుంటామని అన్నారు. 300 పైగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజియన్ సభ్యులు హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ సెక్రటరీ బి.కళ్యాణి, సిహెచ్ వేణుమాధవ్ కే సురేష్, రీజినల్ ట్రెజరర్ ఎం రాకేష్, అసిస్టెంట్ రీజినల్ సెక్రటరీ సయ్యద్ యూసఫ్, పి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

- నేడు ఈద్-ఉల్-జుహా

నవతెలంగాణ- ఆత్మకూరు



ముస్లింలు జరుపుకొనే పండుగల్లో ముఖ్యమైనవి రెండు, ఒకటి ఈదుల్ ఫీతర్ (రంజాన్), రెండోది ఈద్- ఉల్-జుహా (బక్రీద్). బక్రీద్ త్యాగాన్ని తెలియజేసే పండుగ. ఈ పండుగను త్యాగాల పండుగ అంటారు. బక్రీద్ అంటే 'బకర్ ఈద్'. బకర్ అంటే జంతువు, ఈద్ అంటే పండుగ. జంతువును బలి ఇచ్చే పండుగ అని అర్థం. ఈ పండుగను 'ఈద్ ఉల్ ఖుర్బానీ అని కూడా అంటారు. ఖుర్బానీ అంటే దేవుని పేరిట పేదలకు జంతువు మాంసం దానం ఇవ్వడం. ఇస్లామియా క్యాలెండర్ ప్రకారం 12వ నెల 'జిల్‌హజ్జ'లోని పదో తేదీన జరుపుకొంటారు.

బక్రీద్ పండుగ విశిష్టత

అల్లాహ్ ముఖ్య ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం ఇస్లాం విశ్వాసాలను ప్రపంచమంతా ప్రచారం చేస్తూ కాలినడకన తిరుగుతూ ఉండేవాడు. ఇబ్రహీంకు పెళ్లి అయినా చాలా ఏండ్ల వరకు సంతానం కలుగలేదు. ఒక రోజు అల్లాహ్ ను సంతానాన్ని కలిగించమని కోరుతాడు. అల్లాహ్ కరుణతో ఓ కుమారుడు జన్మిస్తాడు. అతనికి ఇస్మాయిల్ అని నామకరణం చేస్తాడు. చాలా సంవత్సరాల తరువాత జన్మించడంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటాడు. ఇబ్రహీం తమ పట్ల ఉన్న విశ్వాసాన్ని పరీక్షించదల్చుకున్న అల్లాహ్ వరుసగా మూడు రోజులు అతనికి కలలోకి వస్తాడు. తన ముద్దుల కుమారుడు ఇస్మాయిల్‌ను బలివ్వాలని సందేశాన్ని కలలో వినిపిస్తాడు. ఇబ్రహీం సంకల్పాన్ని అతని భార్య, కుమారుడికి తెలియజేస్తాడు. దీంతో అల్లాహ్ కోసం తన తండ్రి తీసుకున్న నిర్ణయానికి దైవ భక్తుడైన ఇస్మాయిల్ సంతోషంగా ప్రాణ త్యాగానికి సిద్ధమవుతాడు. దీంతో అల్లాహ్ దైవవాణి ద్వారా ఇబ్రహీం ఇది నిన్ను పరీక్షించడానికి మాత్రమే. నా పరీక్షలో నీవు గెలిచావు. నీ కుమారుడికి బదులు ఓ జీవాన్ని (గొర్రె) బలివ్వాలని కోరతాడు. ఆ రోజు నుంచే ఆనవాయితీగా బక్రీద్ పండుగ రోజు ఖుర్బానీగా జంతువును బలి ఇస్తారు.

బక్రీద్ పండుగ రోజున ముస్లింలు ప్రత్యేకత

బక్రీద్‌కు ముందు రోజు మతిచెందిన వారి సమాధుల వద్ద వారికి ఇష్టమైన దుస్తులు, ఆహార పదార్థాలు, వస్తువులు ఉంచుతారు. వారు స్వర్గం నుంచి వచ్చి వాటిని భుజిస్తారని, తమను ఆశీర్వదిస్తారని నమ్ముతారు. నెమరు వేసే జంతువులను బలి ఇచ్చి మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్నికాబట్టి బక్రీద్ రోజు జంతు బలి ఇవ్వటం అన్నది ఒక కేవలం ప్రవక్త ఇబ్రహీం (అలై) బలికి ఒక 'గుర్తు' గా నిర్వర్తించే క్రతువు అయినప్పటికీ.. దైవ మార్గంలో అమితంగా ప్రేమించే వాటిని అంటే- మనిషి అమితంగా ప్రేమించే ధనాన్ని, ఆహార పదార్థాలను, వస్తువులను త్యాగం చెయ్యగలగాలి.. దానితో పాటు ఈర్ష్యా-ద్వేషాలను, బలహీనతలను, చెడు కోరికలను బలివ్వాలి. ఈ రకమైన త్యాగనిరతిని వ్యక్తిత్వంలో కలిగి ఉన్నప్పుడే ఖుర్బానీ ఇవ్వటం అన్న ప్రక్రియకు సార్థకత చేకూరుతుంది.ఒకవేళ నేడు ముస్లిం సమాజంలో బక్రీద్ ను పురస్కరించుకుని ఎందరో ఎన్నెన్నో బలిదానాలు ఇస్తున్నప్పటికీ.. ఖురాన్ ఆశిస్తున్నంత స్థాయి వ్యక్తిత్వ నిర్మాణం చాలా మందిలో అభివృద్ధి చెందటం లేదంటే.. అర్థం చేసుకోవలసింది చాలా మంది బలి (ఖుర్బానీ) అన్న క్రతువును ఏదో పుణ్యం కొద్దీ సెంటిమెంటుగా నిర్వర్తిస్తున్నారే తప్ప ఆ జంతు బలితో పాటు అసలు బలి ఇవ్వవలసిన వాటిని బలివ్వటం లేదనే అర్థం. పేదలకు, మరో భాగాన్ని బంధువులకు, ఇంకో భాగాన్ని తమ కోసం ఉంచుకుంటారు.

ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు, కటాక్షపూర్, ఆత్మకూరు, అక్కంపేట, చౌళ్ళపల్లి, మల్కాపేట,పెంచికలపేట గ్రామాల్లోని ముస్లిం సోదరులు అయా గ్రామాల్లో ఈద్గాల వద్దకు చెరుకోని అత్యంత భక్తిశ్రద్ధలతో సాముహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం ఒకరికోకరు అలింగనం చెసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపేందుకు ఉంటారు. అనంతరం ఇండ్లకు చేరుకొని సేమ్యాలు ఆరగించి కుటుంబ సమేతంగా బక్రీద్ పండుగ ఘనంగా జరుపుకుంటారు.



మోసగాళ్ల ముఠా అరెస్టు

నవతెలంగాణ-వరంగల్

జేసీబీ, టిప్పర్, ప్రోలైనర్స్, కార్‌లను ఫైనాన్షియర్ ముసుగులో మోసపూరితంగా తీసుకొని వెళ్లి ఇతరులకు, స్క్రాప్‌కు లేదా నెదర్లాండ్, సౌత్ ఆఫ్రికా, కంబోడియా లాంటి విదేశాలకు అమ్ము తున్న దశరథ్ ముఠా గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ భారీ తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి.

వరికుప్పల దశరథ, దుర్గం సందాన్, కొశెట్టి రాకేష్, మహమ్మద్ జాబీర్‌లు కొన్నేండ్లుగా సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల్లో ఆర్థిక ఇబ్బందులతో పెద్ద వాహనాలు అమ్మకానికి పెట్టుకున్న యజమానుల నుంచి వాహనాలు కొని, వాటికి సంబంధించిన ఫైనాన్స్ మిగతా ఈఎంఐలు కడతామని నమ్మించి, మోసపూరితంగా వాహనాలను తీసుకొని వాటిని ఇతరులకు, స్క్రాప్‌కు లేదా బొంబాయిలోని కొన్ని టీమ్ ల ద్వారా విదేశాలకు ఎగుమతులు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

గతంలో హైదరాబాద్‌లోని పోలీసులకు పట్టుబడి సుమారు 16 కేసులలో జైలు జీవితం గడిపారు. జైలు నుండి విడుదలై వారు మళ్లీ పద్ధతి మార్చుకోకుండా యధావిధిగా అదే రకమైన నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో 2023 నుండి మళ్లీ తెలంగాణలోని, వరంగల్ మట్వాడ పోలీస్‌స్టేషన్‌లో నల్గొండ జిల్లాలో చింతపల్లి పోలీస్ స్టేషన్ తిప్పర్తి పోలీస్ స్టేషన్, సైబరాబాద్ పరిధిలో అమనగల్ పోలీస్ స్టేషన్ మోకిలా పోలీస్‌స్టేషన్, మహబూబ్ నగర్‌లోని జడ్చర్ల పోలీస్ స్టేషన్, నాగర్ కర్నూల్‌లోని కల్వకుర్తి పోలీస్ స్టేషన్, రాచకొండలోని కీసర పోలీస్ స్టేషన్‌లలో మళ్లీ సుమారు నాలుగున్నర కోట్ల విలువైన వాహనాలను మోసపూరితంగా తీసుకొని వాటిని స్క్రాప్‌కు, నెదర్లాండ్, సౌత్ ఆఫ్రికా, కంబోడియా లాంటి దేశాలకు ఎగుమతి చేశారు.

ఆ నేరస్తులను మట్వాడా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. డిటెక్టెడ్ 12 కేసులు,23 వాహనాల ఈ కేసులో నేరస్తులను పట్టుకోవడానికి ప్రతిభ కనబరిచిన మట్వాడ ఇన్స్పెక్టర్ గోపి, సబ్ ఇన్స్పె క్టర్ కే. కుమార్, క్రైమ్ టీం హెచ్ సీ రవీందర్, అలీ, విజయ్ కాంత్, హరికాంత్, రాజేందర్, శివ, టెక్‌టీమ్ టెక్నగ్మాన్ లను వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి అభినందించారు.



దయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంలో భాగంగా..

విత్తన దుకాణాల్లో తనిఖీలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండల పరిధిలోని బండౌతాపురం గ్రామానికి చెందిన రైతులు వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులో నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని ఆదివారం రైతులు డయల్ యువర్ ఎమ్మెల్యేకు ఫోన్ వచ్చింది. దీంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి నకిలీ విత్తనాలను అమ్ముతున్న ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడుతూ రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిని వదలమని చట్టరీత్యా చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ మతికి పలువురి సంతాపం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మాజీ ఉప సర్పంచ్ మట్ట కుమారస్వామి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, ఎంపిటిసి మాడుగుల రాజు,మాజీ సర్పంచ్ బండి సంతోష్,నాయకులు నోముల రమేష్,ఆడొండ భిక్షపతి,కొండా వెంకన్న, కాంగ్రెస్ నాయకులు గంగాధర్ రావు,రాంచందర్,సునీల్ రావు,రంగు జనార్ధన్ తదితరులు పాల్గొని కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం | జూన్ 17, 2024 | www.navatelangana.com

నాలుగో రోజు కొనసాగుతున్న క్రీడా పోటీలు

క్యారమ్ డ్రా ఫలితాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన క్యారమ్ డబుల్స్ పోటీలలో విజేతలుగా నిలిచిన 22 జట్లకు డ్రా తీయడం జరిగింది. ఎంపికైన జట్లకు మంగళవారం పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెస్ కమిటీ నిర్వాహకులు గికారపు శ్యామ్, నయీం, కందుకూరి సంజీవ్, దుర్గాప్రసాద్ వెల్లడించారు. ఆటలో పాల్గొనేవారికి నేరుగా కాల్ చేసి సమయాన్ని తెలియజేయనున్నారు. 2వ రౌండ్ పోటీలకు ఎంపికైన జట్లు శ్రీనివాస్‌రెడ్డి, నయీం బి.సంతోష్, రాజన్ బాబు, చందు, ఎర్ల హరీష్-ఎం.రాజన్న, రఘుపతి తోట తిరుమల్, బండి రాజు-ఎస్.దిలీప్, రవి, బీఆర్.లెనిన్, కొల జనార్ధన్-ఎస్.సంతోష్, ప్రవీణ్‌కుమార్, రోజానాల సీను, కందుకూరి సంజీవ్-బొడిగె సీను, సోమనర్సయ్య వెంకటరత్నం, మున్న-కె.కష్ణ, చెరుకు వేణు ప్రసాద్ కె.వెంకన్న, సునీల్- బి.అశోక్, భీమప్ప, మంచాల రాజు, అంతడుపుల సీను-జన్ను స్వామి, కె.మోహన్గికారపు శ్యామ్, అభిలాష్-యువరాజ్, విద్యాసాగర్-వేణు, ప్రశాంత్- ఎం.రాజు, అశోక్, ఇ.సదానందం, కిరణ్-రంగనాథ్, గౌరి సంజీవ్ పాల్గొన్నారు.





లక్ష్మీ నరసింహ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంతో..

చికిత్స పొందుతూ మహిళా మృతి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా నయీమ్‌నగర్ ప్రాంతంలో లక్ష్మీ నరసింహ హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం 10గంటలకు హనుమకొండ పోచమ్మకుంట ప్రాంతానికి చెందిన రజిత మృతి చెందింది. ఆమె భర్త కిరణ్ మాట్లాడుతూ నీటి బుడగలు ఉన్నాయని, ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పగా ఆపరేషన్ చేస్తుండగానే పల్స్ పడిపోయి సీరియస్‌గా ఉండడంతో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ అనిత, ఆపరేషన్ చేస్తుండగా పల్స్ పడి పోయినాయి. ఏకశిలా హాస్పిటల్‌కు తీసుకుపోవాలని డాక్టర్లు చెప్పడంతో 50వేల రూపాయలు అడ్వాన్స్ కట్టినట్టు కిరణ్ తెలిపారు. గత రెండు నెలల క్రితం కూడా నీటి బుడగలతో రూ.లక్షా50వేల రూపాయలు కట్టించు కున్నారని ఆరోపించారు. సంధ్యారాణి హాస్పిటల్‌లో దారుణం చనిపోయిన వ్యక్తికి డబ్బులు కట్టించుకోవడం చాలా దారుణమని, ఇలాంటి హాస్పిటల్‌ను సీజ్ చేయాలని మృతురాలు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ధర్మసాగర్

1980-1981 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మడికొండ మా ఫంక్షన్‌హాల్ లో విద్యను బోధించిన అధ్యాపకుల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమం వెంగళ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వర్లు , నాగభూషణం , జోగా రెడ్డి , ఎల్లయ్య కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ రిటైర్డ్, ఉమా మహేశ్వరం, కొమురయ్య , బొందయ్య పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ రిటైర్డ్ ఎల్లయ్య మాట్లాడుతూ తాము పాఠాలు నేర్పిన విద్యార్థులు తమ స్థాయికి వచ్చారని, 44ఏండ్ల తర్వాత విద్యార్థులు అందరు కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. నాగభూషణం సార్ మాట్లాడారు. అనంతరం అధ్యాపకులచే పూర్వ విద్యార్థులు మెమోంటోలు అందుకున్నారు. గ్రూప్ ఫోటోతో పూర్తి చేసుకున్నారు.



'పురాణం రమేష్'కు జాతీయ పురస్కారం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన కూనపులి పటం కథ కళాకారుడు పురాణం రమేష్ తెలంగాణ సంస్కృతి సాహితీ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. హనుమకొండ పట్టణంలోని ప్రెస్‌క్లబ్లో ఆదివారం తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కూనపులి పటం కథ కళా రంగంలో అందిస్తున్న ఏకైక కళాకారుడు పురాణ రమేష్ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ మాచవరం గౌరీ శంకర్, మానేపల్లి నరసింహచారి, వేము సాహితీ సంస్థ ట్రస్ట్ చైర్మన్ వేము వందనం, శ్రీలక్ష్మి వెంకటేశ్వర ట్రస్ట్ చైర్మన్ గర్రెపల్లి నవీన్ కుమార్, రేవనపల్లి బుగ్గ రాములు, మాచవరం నరసింహ సాయి శ్రీనివాస్, దీపక్, సాయి, ప్రదీప్ చేతుల మీదుగా రమేష్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు.అవార్డు అందుకున్న పురాణం రమేష్‌ను గ్రామస్తులు అభినందించారు.

డాక్టర్ పట్టా సాధించిన మధుపాక ఎల్లయ్య

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగ పరిశోధకుడు మధుపాక ఎల్లయ్య కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహ చారి డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ మధుపాక ఎల్లయ్య గౌతమ బుద్ధాస్ టీచింగ్స్ అండ్ ఇట్స్ రెలెవెన్స్ టూ ది కాంటెంపరరీ ఇండియన్ సొసైటీ అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే.రామానుజరావు పర్యవేక్షణలో పూర్తి చేసారు.వరంగల్ జిల్లా తిమ్మాపురంకు చెందిన డాక్టర్ మధుపాక ఎల్లయ్య ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాలోని బలపాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ మధుపాక ఎల్లయ్యను అభినందించారు.

వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదరించాలి

ఫాదర్ కే జోసెఫ్

నవతెలంగాణ-ధర్మసాగర్

వద్ధాప్యంలో తల్లిదండ్రులను చిన్నపిల్లల లాగా ఆదరణతో చూడాలని విచారణ ఫాదర్ ఏ జోసెఫ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సెయింట్ ఆంటోని చర్చిలో అంతర్జాతీయ ఫాదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా అంతర్జాతీయ ఫాదర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా తండ్రి తల్లి పాత్రలను యువతీ యువకులకు అర్థమయ్యేలా వాక్య పరిచర్య చేశారు. అనంతరం వృద్ధులతో కేక్ కట్ చేయించి తండ్రి పాత్ర విశిష్టతను వివరించి వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు మాచర్ల ప్రవీణ్ కొట్టి శ్రీనివాస్ కొట్టి యాదగిరి, పోలుమారి చిరంజీవి, నక్క సుధాకర్, ఉపదేశి గంగారపు కమలాకర్, గాయక బంద సభ్యులు కొలుమారి గోపాల్, మాచర్ల ఏలియా కొట్టే సంజీవ తదితరులు పాల్గొన్నారు.

వాన చినుకు జాడ లేకపాయే..విత్తనాలు మాడిపాయే..

ఆర్థికంగా చితికి పోతున్న అన్నదాతలు

నవతెలంగాణ-శాయంపేట అన్నదాతలు ఇటీవల కురిసిన తొలకరి జల్లులకు ఉప్పొంగి పత్తి విత్తనాలు నాటగా వర్షాలు మొహం చాటేయడం, వాన చినుకు జాడ లేకపోవడంతో భూమిలోనే విత్తనాలు మాడిపోతున్నాయి. దీంతో అన్నదాతలు ఆర్థికంగా చితికి పోతున్నారు. మండల పరిధిలోని 24 గ్రామాలలో ముందస్తుగా తొలకరి జల్లులు కురియడం, వాతావరణ శాఖ కేంద్రం నుండి ముందస్తుగా రుతుపవనాలు తీరాన్ని తాకుతున్నాయని, ముందస్తు వర్షాలు కురిస్తాయని ప్రకటించడంతో అన్నదాతలు సాగుకు సన్నద్ధమయ్యారు. ట్రాక్టర్ తో దుక్కులు దున్ని, పత్తి విత్తనాలు నాటారు. మగశిర కార్తె వెళ్లిపోవడం వర్షాలు మొహం చాటేయడం, వాన చినుకుల జాడ లేకపోవడంతో భూమిలో నాటిన విత్తనాలు తేమ లేక మాడిపోతున్నట్లు రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. కొందరు రైతులు తమకున్న భూములతో పాటు, మరికొంత భూమిని కౌలుకు రూ. 15 నుండి 18 వేల వరకు మునబాకు తీసుకొని, ట్రాక్టర్ తో దుక్కులు దున్ని, కూలీలతో పత్తి విత్తనాలు నాటగా మొలకలు మొలిచి, వర్షాలు కురియక ఎండ వేడిని తట్టుకోలేక మాడిపోతున్నట్లు తెలిపారు. సుమారు ఎకరాకు 20,000 వరకు ఆర్థికంగా నష్టపోయినట్లు రైతు మోట్ల కేశవులు, లడే రాజ్ కుమార్ తెలిపారు. మాడిపోయిన పత్తి మొలకల స్థానంలో మరల విత్తనాలు నాటాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా వర్షాలు కురియకపోతే పంట విస్తీర్ణం మొత్తం నష్టపోవాల్సి వస్తుందని రైతులు తెలపడం గమనార్హం.

స్ప్రింక్లర్లతో పంటను కాపాడుకుంటున్న రైతులు



వర్షాలు లేకపోవడం, వేసవిని తలపించే విధంగా ఎండలు కొడుతుండడంతో రైతులు పత్తి మొలకలను కాపాడుకోవడానికి స్ప్రింక్లర్ ద్వారా సాగు నీరు అందిస్తున్నారు. వ్యవసాయ బావులు, బోర్లు ఉన్న రైతులు స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసుకొని పంటను కాపాడుకుంటున్నారు.

60 ఎంఎం వర్షపాతం నమోదు అయ్యాకే విత్తనాలు నాటాలి : కే గంగా జమున ఏవో, శాయరాపేట

వర్షాకాలంలో తొలకరి జల్లులు కురవగానే విత్తనాలు నాటవద్దని, 60 ఎం ఎం వర్షపాతం నమోదు అయ్యాక వాతావరణం పూర్తిగా చల్లబడ్డాకే పత్తి విత్తనాలు నాటాలని విత్తనాల కొనుగోలు సమయంలో రైతులను చైతన్య పరిచాము. రైతులు తొలకరి జల్లులు కురిసిన వెంటనే పత్తి విత్తనాలు నాటారు. వర్షాలు కురువకపోవడంతో భూమిలోని వేడికి విత్తనాలు మాడిపోతున్నాయి. జూలై 15 వరకు కూడా పత్తి విత్తనాలను రైతులు నాటుకోవచ్చు.

కార్యకర్తల గౌరవాన్ని పెంచేలా కృషి చేస్తా

ఎల్కతుర్తిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా
గ్రామాల వారిగా అధికారులతో పర్యటిస్తా
రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
విద్యా, వైద్యం, సాగు, తాగునీటిపై సమీక్ష

నవతెలంగాణ-ఎల్కతుర్తి



తనను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తల గౌరవాన్ని పెంచేలా పని చేస్తానని, ఎల్కతుర్తి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలం కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, తనను నమ్ముకున్న కార్యకర్తల గౌరవాన్ని పెంచేలా పని చేస్తా అన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటిస్తానని, విద్యా వైద్యం, సాగు తాగునీరుపై సమీక్షించి అక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తానని అన్నారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలలోని గ్రామాలకు సాగునీరు అందించేందుకు, దేవాదులతో పాటు కొన్ని గ్రామాలకు గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా, నీరందించి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని తెలిపారు. ఎలకతుర్తి ముఖద్వారం మార్చేలా అభివద్ధి చేస్తానని, దానితో పాటు ఆర్టీసీ అధికారులతో పర్యటించి, బస్టాండులోని సమస్యలను సైతం పరిష్కరిస్తానని అన్నారు. కార్యకర్తలే తనకు బలం అలాంటి కార్యకర్తలకు ఎలాంటి కష్టం రాకుండా, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామాల వారీగా సమస్యలు తెలుసుకుని అక్కడి నుండి అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు చేస్తూ, పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతాజి, ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, సీనియర్ నాయకులు గోలి రాజేశ్వరరావు, బొల్లె పోగు రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, యూత్ నాయకులు ఇంగే శ్రీకాంత్, అంబాల శ్రీకాంత్, ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంబాల రమేష్, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క భాస్కర్, మండల ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అమ్మవారి వార్షికోత్సవం

నవతెలంగాణ-ధర్మసాగర్



మండలంలోని రాయగూడెం గ్రామంలోనిశ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ 6వ వార్షికోత్సవం రామగిరి సోమాచార్యులు, సోమలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వతపస్వి అష్టావధాని నరసింహాచార్యులు హాజరై మాట్లాడారు. భారతదేశంలో గల పుణ్యక్షేత్రాలలో అతి ప్రాముఖ్యమైన క్షేత్రాలలో జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రం అని,తెలంగాణలో బాసర పుణ్యక్షేత్రం తర్వాత ధర్మసాగర్ మండలంలోని రాయగూడెంలో గల శ్రీజ్ఞాన సరస్వతి ఆలయం పేరుగాంచిందని తెలిపారు. ఇంతటి గొప్ప ఆలయాన్ని నిర్మించిన రామగిరి సోమాచార్యులు సోమలక్ష్మి దంపతులకు అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు ఎర్రోజు వీరన్నచారి మాట్లాడుతూ ఆలయంలో అక్షరాభ్యాసం, అన్నప్రాసం, నామకరణం,ఉపనయనం కార్యక్రమాలు జరుగునని ప్రతినెల మూలా నక్షత్రం ప్రాతకాలమున అమ్మవారికి అభిషేకం జరుగుతుందని తెలిపారు. భక్తులు భక్తి శ్రద్ధాశక్తులతో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కప కటాక్షాలకు పాత్రులు అవ్వాలని కోరారు. శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ సమీపానగల శ్రీ సోమలింగేశ్వరస్వామి ఆలయం మూడు నెలల క్రిందట ప్రారంభమైందని తెలిపారు. ప్రధాన అర్చకులు కేసోజు రామ బ్రహ్మాచార్యులు మాట్లాడుతూ ప్రతి సోమవారం అభిషేకం జరుగుతుందని జిల్లాలో వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి స్వామి దర్శనం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఉపాసకులు బ్రహ్మశ్రీ నరసింగోజు బ్రహ్మాచార్యులు, పుణ్య దంపతులు పుష్పక్ భవ్య శ్రీ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు సమన్యాయం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు
ముగిసిన సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

నవతెలంగాణ-ధర్మసాగర్



దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్ లో రెండు రోజుల పాటు కొనసాగిన సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. దేశంలో గడిచిన పదేళ్ల పాలనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏ ఒక్కటీ కూడా ప్రజలకు ఉపయోగ పడే సంక్షేమ కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. దేశ ప్రజల సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడి దారులకు, బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేశారని అన్నారు. మతం, కులం పేరుతో ప్రజలను విడదీసి రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నం చేసిందని, రాముని పేరుతో రాజకీయాలు నెరిపిందని అన్నారు. అయినప్పటికీ దేశ ప్రజలు గత లోక్ సభ ఎన్నికలలో మోడీ మత రాజకీయాలను తిరస్కరించి గుణపాఠం చెప్పారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు బీజేపీ మత రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజల కోసం పోరాటం చేసే కమ్యూనిస్టులను ఆదరించాలని కోరారు. శిక్షణా తరగతుల ద్వారా పొందిన చైతన్యంతో సీపీఐ కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ ముగింపు కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా ఆదరి శ్రీనివాస్ వ్యవ హరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, ధర్ముల రామ్మూర్తి, బట్టు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాజకీయ శిక్షణా తరగతులు

రెండు రోజుల పాటు జరిగిన సీపీఐ జిల్లా శిక్షణా తరగతులు ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. రెండవ రోజు శిక్షణా తరగతులలో భారత రాజ్యాంగం- లౌకిక వాద పరిరక్షణపై రిటైర్డ్ ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ బోధించగా, కులం, మతం-మతోన్మాదంపై ఏఐటీయూసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసఫ్ బోధించారు.

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల లోని పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఆదివారం మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మల్హర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా చొప్పరి రాజు (ప్రజాకలం) ,ఉపాధ్యక్షుడిగా మల్కా కార్తీక్ రావు, (ప్రజాధర్బార్), ప్రధాన కార్యదర్శిగా బూడిద సాగర్ (సూర్య దినపత్రిక) ,కోశాధికారిగా రాగం కుమార్ యాదవ్ (స్టార్ 9 ఎలక్ట్రానిక్ మీడియా) కార్యదర్శిగా లింగన్నపేట శ్రీనాథ్ (తెలుగు ప్రభ), ముఖ్య సలహాదారుగా చొప్పరి రాజయ్య (జనంసాక్షి), కార్యవర్గ సభ్యులుగా చిందం భాస్కర్, (అక్షర దర్బార్), శ్రావణ్ కుమార్ (పీపుల్స్ డైరీ) జి ప్రదీప్ కుమార్ (ప్రత్యక్ష సాక్షి)లు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ముడుతనపల్లి ప్రభాకర్ ను ఎన్నుకోన్నారు.

విజయవంతంగా యూపీఎస్సీ పరీక్ష

నవతెలంగాణ-సుబేదారి

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న సివిల్స్ ప్రిలిమనరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. ఆదివారం యుపిఎస్సి సెంట్రల్ అబ్జర్వర్ హరిహర్ రాథ్ ,టీ.ఎస్ ఎన్పీడీసీఎల్ సి.ఎండి వరుణ్ రెడ్డి స్టేట్ స్పెషల్ అబ్జర్వర్ తో కలిసి ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, గాయత్రి డిగ్రీ కాలేజీ ,పీజీ కాలేజీ, సి డి సి డీమ్డ్ యూనివర్సిటీ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ,తదితర పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రాల అధికారులతో మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని అన్నారు. అభ్యర్థులకు కల్పించిన వసతులపై అధికారులను అడిగి తెలుసుకుని సంతప్తి వ్యక్తం చేశారు. ఈ పరీక్షకు మొత్తం 4730 మంది అభ్యర్థులకు గాను ఉదయం 2637 అంటే 55.75 శాతం మరియు మ ధ్యాహ్నం 2614 అంటే 55.26 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లాలో యుపిఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగినట్లు తెలిపారు.



గట్లకానిపర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1988-89లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్ననాటి మధుర స్మతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల ప్రాంగణం కలియతిరిగారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులకు శాలువా,మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమాదేవి, శ్రీలత, మంజుల, వేదవతి, శైలజ, రాజేందర్, ప్రభాకర్, సంతోష్, రమేష్, యాదగిరి, సాంబయ్య, శ్రీనివాసరెడ్డి, శ్యామ్ రావు, శ్రీనివాస్, లక్ష్మణ్ రెడ్డి, కష్ణమూర్తి, రామచంద్రారావు, శోభన్ బాబు, కిరణ్, రవి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు 'సిరికొండ' పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామ మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆదివారం మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి సందర్శించి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, నాయకులు దుంపల మహేందర్ రెడ్డి, కొమ్ముల శివ, నిమ్మల మహేందర్, పోతు రమణారెడ్డి, జాలిగపు అశోక్, అడుప ప్రభాకర్, సారయ్య పాల్గొన్నారు.

అదుపుతప్పి ఆయిల్ ట్యాంకర్ బోల్తా

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఊరుగొండ లక్ష్మీ నరసింహ పెట్రోల్ పంపు ఎదురుగా ఆదివారం ఉదయం వరంగల్ నుంచి మణుగూరు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొని పడిపోవడంతో ఆయిల్ రోడ్డుపాలైంది. డ్రైవర్ క్షేమంగా బయట పడ్డాడు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్టు స్థానికులు, వాహనదారులు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన డీవైఎస్ఓ

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.ప్రావీణ్యను జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్‌కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివై ఎస్ ఓ, కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించారు.

సహదయ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

నవతెలంగాణ- నయీమ్‌నగర్

56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంక హరిబాబు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం సహదయ వద్ధాశ్రమంలో వద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. హరిబాబు మాట్లాడుతూ పుట్టినరోజు ఇలాంటి దయనీయ స్థితిలో ఉన్న వద్ధులతో గడిపి వారి ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ఈవోకు స్వర్ణ నంది ప్రధానోత్సవం

నవతెలంగాణ-ఐనవోలు

తెలుగు సాంస్కృతి సేవా ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వారి ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్ క్లబ్ భవనంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజుచే ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం ఈవో అద్దంకి నాగేశ్వరరావు దంపతులకు స్వర్ణ నంది ప్రధా నోత్సవం చేశారు. కళ ప్రపూర్ణ బిరుదుతో నిత్యం ఆధ్యాత్మిక సేవలో పయనిస్తున్న సందర్భంలో సత్కరించారు.

విగ్రహ స్థాపన సమంజసం కాదు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు

నవతెలంగాణ-మంగపేట

తెలంగాణ అమర వీరుల స్తూప నిర్మాణ స్థలంలో ఎన్టీఆర్ విగ్రహ స్థాపన చేయడం సమంజసం కాదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎందరో త్యాగ ధనులు తమ ప్రాణాలను బలిదానం చేస్తే లభించిన తెలంగాణలో ఆ త్యాగ ధనుల త్యాగాలకు స్ఫూర్తిగా నిలిచేది అమరుల స్థూపమే అన్నారు. ఎన్టీఆర్ విగ్రహ స్థాపనకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. మరో మంచి కూడలిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని అందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. ముందు నుంచి ఉన్న అమర వీరుల స్థూపం స్థలం నూతన స్థూపం కోసం విడిచిపెట్టాలని తెలిపారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు



విదేశీ పర్యటన ము గించు కుని మొదటి సారి పెద్దపల్లి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటి, వ రి శ్ర మ ల , శా న న భ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆదివారం భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో ఘనంగా సన్మానిం, స్వాగతం పలికారు.ఆయన వెంటా కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ
జనగామ
3
సోమవారం | జూన్ 17, 2024 | www.navatelangana.com

డిప్యూటీ సీఎంను కలిసిన లక్ష్మీనారాయణ నాయక్ దంపతులు

నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను తన భార్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ లకావత్ ధనవంతితో కలిసి రెండు రోజుల క్రితం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. 2006 స్థానిక సంస్థల ఎన్నికల్లో దేవరుప్పుల జడ్పిటిసిగా గెలుపొందిన ధనవంతి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడే వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా పదవి బాధ్యతలు నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే.

రహదారి గుంతల మయాన్ని పూడ్చిన యంత్రాంగం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండల కేంద్రంలో 162 జాతీయ రహదారి బి సెక్షన్ లో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పడిన భారీ రహ దారి గుంతల మయ కావడంతో సంబంధిత అధికారతో అధికారుతో నవతెలంగాణ రిపోర్టర్ మాట్లాడిన క్రమంలో అక్కడ ఏర్పడిన గుంతను ఆది వారం సాయంత్రం పూడ్చి వేయడం జరిగింది. ఇప్పటికీ మండల కేంద్రంలో జరుగుతున్న అవకతవకలను గుర్తించే పత్రికగా గుర్తింపు పొందడంతో పాటు సామాజిక బాధ్యతలను గుర్తించే పత్రికగా పలువురు అభివర్ణించారు. అభివర్ణిచిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు బాలరాజు, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఎంపీటీసీ నల్లగొండ పుష్ప బాలకిషన్ గౌడ్, సీనియర్ నాయకులు జంగిడి విద్యానాథ్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఈర్రి రమణారెడ్డి, సిపిఎం భూ పోరాట కన్వీనర్ పర్వతం నర్సింలు అలాగే గ్రామస్తులు గుర్తించారు.

త్యాగం, సహనానికి ప్రతీక బక్రీద్

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

త్యాగం, సహనానికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్ (ఈద్-అల్-అదా) పండుగ సందర్భంగా జిల్లాలోని ముస్లిం సోదరసోదరీమణులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త బోధనలను పాటించాలని, సాటివారిపై దయ, కరుణ చూపాలని, ఈ పండుగ విశ్వాసం, భక్తితో జీవించాలనే గొప్ప సందేశాన్నిస్తుందని, తమకు ఉన్నదంట్లోనే ఇతరులకు పంచిపెట్టే దాతత్వపు స్ఫూర్తిని మానవాళికి చాటి చెప్తుందని కలెక్టర్ తెలిపారు.



ఆర్ఎంపీల దీక్షలను విరమింపజేసిన కొమ్మూరి

నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్

తమకు వత్తిపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్ఎంపీలు, పీఎంపీలు బతుకు భరోసా పేరుతో వారం క్రితం స్థానిక కలెక్టరేట్ ముందు చేపట్టిన నిరసన దీక్షలను డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప రెడ్డి ఆదివారం నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులను ఉద్దేశించి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఆర్.ఎం.పి, పి.ఎం.పిల సమస్యలను వెంటనే ముఖ్యమంత్రి దష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకునేందుకు కషి చేస్తానన్నారు. గ్రామీణ వైద్యులు లేనిదే గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడతారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తుందన్నారు. పనిచేసే ముఖ్యమంత్రి తగు న్యాయం చేస్తా డన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ, ఆర్ఎంపీల జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ, కార్యదర్శి రమేష్, కోశాధికారి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకష్ణ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అంజన్న, విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచారి, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మేడే శ్రీనివాస్, ఆలేటి సిద్ధిరాములు, లింగాల నర్సిరెడ్డి, మాసపేట రవీందర్ రెడ్డి, చిర్రా హనుమంత రెడ్డి, బంగి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

బక్రీద్ ను ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్సై శ్వేత

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బక్రీద్ పండగ సందర్భంగా ఇరు వర్గాల మత పెద్దలను గ్రామ యువకులతో పోలీస్స్టేషన్‌లో శాంతి సమావేశాన్ని ఎస్సై అయ్యల శ్వేత ఆదివారం నిర్వహించడం జరిగింది. మండల వ్యాప్తంగా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నందుకు అన్ని మతాల పెద్దలను, యువకులను ప్రజలను. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవులను, లేగదూడలను అక్రమ రవాణా చేయొద్దని. పశువులను ఒకచోట నుంచి మరొక చోటుకు తరలించేనప్పు డు సంబంధిత వెటర్నరీ డాక్టర్ ధ్రువపత్రం తీసుకోవాలినీ సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీల ప్రతినిధులు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులతో సహకరించాలి, మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం

నవ తెలంగాణ తొర్రూరు

టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి ఆదేశాల మేరకు ఇక నుంచి ప్రతీ సోమవారం విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్థానిక విద్యుత్తు శాఖ డీఈ జి మధుసూదన్ ఆదివారం తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు డివిజన్ కార్యాలయం, సబ్ డివిజన్ కార్యాలయం, రెవిన్యూ కార్యాలయం, సెక్షన్ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి వాటిని నిర్దీత సమయంలో పరిష్కరిస్తారని, విద్యుత్ వినియోగ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గూడూరు : విద్యుత్ శాఖ లో సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు సబ్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారి కే కవిత తెలిపారు. గూడూరు సబ్ డివిజనల్ విద్యుత్ శాఖ పరిధిలోని గూడూరు కొత్తగూడ గంగారం మండలాలలో విద్యుత్ శాఖలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ఫిర్యాదులను గూడూరులోని ఎడి కార్యాలయంలో , గూడూరు ఏ ఈ కార్యాలయంలో, కొత్తగూడ గంగారం మండలాలకు సంబంధించింది కొత్తగూడా విద్యుత్ శాఖ కార్యాలయంలో అందజేయవచ్చని పేర్కొన్నారు,

విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే విద్యుత్తు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్తు నెలకుదురు ఏ డి ఈ పాపిరెడ్డి నెల్లికుదురు ఏఈ సింధు మునిగిల వీడు ఏఈ భార్గవి దంతాలపల్లి ఏఈ ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దవంగర: విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం టీజీ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఇకనుండి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యుత్ ఏఈ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో వడ్డెకొత్తపల్లి సబ్ స్టేషన్ నందు ప్రతి సోమవారం ఉదయం 10 గుంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

తొర్రూర్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ ఎన్నిక

నవ తెలంగాణ-తొర్రూరు

మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని టిసిపిడిఎ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం దొడ్డ రఘు ఆధ్వర్యంలో జరిగాయి. నూతన అధ్యక్షుడుగా తోట సంతోష్, ప్రధాన కార్యదర్శిగా హనుమాన్ల మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా వెన్నం వెంకట్, మరియు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్స్ తాడికొండ విజయ్ బాబు, తాటికొండ సతీష్, కర్నే అనిల్, వెంపటి రమేష్, రంగన్న, వంశీ, శంకర్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సాంబన్న వర్ధంతికి స్మారక స్థూపం సీతక్క నివాళులు

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం లోని జగ్గన్న పేట గ్రామములో మంత్రి దనసరి అనసూయ సీతక్క సోదరుడు కామ్రేడ్ దనసరి సాంబయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన స్మారక స్థూపం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర మంత్రి సీతక్క నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడిసెవాసుల పోరాటానికి ఐద్వా జిల్లా కమిటీ మద్దతు

జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం చిన్నంచర్ల గ్రామ శివారులో ఉన్న 174 సర్వే నెంబర్లు నిరుపేదలు వేసుకున్న గుడిసెల పోరాటానికి(అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం) సంపూర్ణ మద్దతు పలుకుతుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదల గుడిసె వాసుల పోరాటం ఆదివారం నాటికి రెండవ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి గుడిసె వాసుల సంఘము నాయకులు పర్వతం నరసింహులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు లక్షలాదిమందిగా ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు లేక ఇండ్ల అద్దె కిరాయిలు కట్టక అనేక ఇబ్బందులు పడుతున్నారని సొంత ఇంటి స్థలం లేకనే ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలు గుడిసెలు వేసుకుంటున్నారని నిరుపేదలపై పోలీసులు కర్కషంగ వ్యవహరిస్తూ గుడివాడలో పోరాటంపై ఉక్కు పాదం మోపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలపై నిర్బంధం చేయకుండా ప్రభుత్వ భూమి నిరుపేదలకు పంచి పేదల ప్రభుత్వమని నిరూపించుకోవాలన్నారు. బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామ శివారులో గల 174 సర్వే నెంబర్ గల భూమిని కొంతమంది ప్రవేట్ వ్యక్తులు ఆక్రమించుకుంటే ఎలాంటి కేసులు పెట్టకుండా పేదల కోసం పోరాటాలు చేస్తున్న సిపిఎం నాయకుల పై కేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. రెవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పు కాపీలను గౌరవ తెలంగాణ హైకోర్టుకు అందించకుండా స్థానిక తహసిల్దార్ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తులకు పరోక్షంగా సహకరిస్తున్నారు. ఇప్పటికైనా 174 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న గుడిసవాసులందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చే వరకు ఐద్వా సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్,మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్,వెంకట వ్వ బాలరాజు, శోభ బుచ్చవ్వ రాములు కర్ణాకర్, తదితరులు ఉన్నారు.

మంత్రాల నెపంతో దాడులు సరియైనవి కావు

ఆధునిక యుగంలో ఆటవిక చర్యలను ఖండించండి

బాధిత కుటుంబానికి బాసటగా నిలుద్దాం

నిజానిర్ధారనలో భారత నాస్తిక సమాజం

నవతెలంగాణ-నర్మెట్ట



ఆధునిక యుగంలో అనాగరికమైన ఆటవిక చర్యలను ఖండించాల్సిన సందర్భంలో మనుషులు మానవ మగాలు లాగా మారి సాటి మనుషులను హింసించి దాడులు దౌర్జన్యాల పేరుతో చంపాలని చోటు సరియైనది కాదని భారత నాస్తిక సమాజం రాష్ట్ర కమిటీ నిజనిర్ధారణ కమిటీ వెల్లడించింది. ఆదివారం నర్మెట్ట మండల కేంద్రంలో గత బుధవారం నక్కల సత్తెమ్మ అనే వద్దురాలిపై అదే గ్రామానికి చెందిన నక్కల రవి అనే వ్యక్తి తన కుటుంబంలోని భార్యాపిల్లలకు అనారోగ్యం ఉండడంతో నక్కల సత్తెమ్మపై అనుమానం పెంచుకొని ఆ రోజు రాత్రి గ్రామంలో యక్షగాన కళాకారుల కథ దగ్గరికి పోయి వస్తున్న సత్యమ్మ మీద రాత్రి సుమారు పదిన్నర గంటల ప్రాంతంలో గ్రామ బొడ్రాయి వద్ద చాలా ఉన్మాదంగా ప్రేరేపితుడైన నక్కల రవి గొడ్డలితో వద్ద మహిళ అని చూడకుండా అత్యంత దారుణంగా తలపైన నరకడం సభ్య సమాజం తలదించుకునే చర్యగా భారత నాస్తిక సమాజం అభివర్ణిస్తుంది. ఆదివారం నర్మట గ్రామంలో స్థానిక పోలీస్ స్టేషన్ లోని ఎస్ఐ శ్రీకాంత్, బాధిత మహిళా ఇంటికి వెళ్లి చుట్టుపక్కల ఇండ్ల వారిని పరిశీలించి నిజనిర్ధారణ జరపడం జరిగింది. ఈ సందర్భంగా నిజనిర్ధారణ కమిటీ సభ్యులు కంప్యూటర్ యుగంలో ప్రపంచమంతా దూసుకెళ్తుంటే మంత్రాల నేపంతో సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లే చర్యలు సరైనవికావని దీనిమీద సంబంధిత శాఖల అధికారులైన పోలీసులు తదితర శాఖల వారు ఇలాంటి అనామకుల పట్ల విజ్ఞానవంతమైన చైతన్యాన్ని రగిలించేందుకు భారత నాస్తిక సమాజం ఇతర సాంఘిక సంఘాల సమిష్టి కషితో ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఆ గ్రామంలో అనేకమంది ఆ కుటుంబం పట్ల ఒక రకమైన అణచివేతకు వెలువేతకు గురి చేస్తున్నట్టుగా వాళ్ళు మానసిక సంఘర్షణకు లోనవుతున్న ఈ సందర్భంలో సామాజిక సాంఘిక అభ్యుదయ సంఘాలు నాయకులు ఆ కుటుంబానికి బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని భారత నాస్తిక సమాజం విజ్ఞప్తి చేస్తున్నది. నిజనిర్ధారణ కమిటీలో భారత నాస్తిక సమాజం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, వీసీ కే పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుపల్లి ఆనంద్. బానస రాష్ట్ర నాయకులు తుంగ రాములు .తూడి ప్రసాద్.తమ్ముడి నవీన్ కుమార్. గంగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

జాతీయ మానవ హక్కుల కమిటీ

రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య

చెవిటి వారికి ఉచితంగా వినికిడి పరికరాల పంపిణీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జయశంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిలి మారుతి ఆధ్వర్యంలో జిల్లాలో చెవిటి వారికి వినికిడి పరికరాలను అందించారు ఈ కార్యక్రమానికి భద్రయ్య ముఖ్య అతిథిగా హాజరై వినికిడి పరికరాలను పంపిణీ చేసి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యకర్త అయిలీ మారుతి ఆధ్వర్యంలోని జయశంకర్ ఫౌండేషన్ అనేక సామాజిక సేవలు చేయడం చాలా అభినందనీయమని, స్ఫూర్తిదా యకమని అన్నారు. ప్రజాసేవల పేరిట ముసుగులు ధరించి గోరంత సేవలు చేస్తూ కొండంత పబ్లిసిటీ పొందాలని ప్రయత్నిస్తున్న ఈ కాలంలో నిస్వార్ధంగా సేవలు చేస్తున్న అయిలి మారుతిని, వారి టీమును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో 250 మందికి ప్రతిరోజు నిత్యాన్నదాన కార్యక్రమం, మొరంచపల్లి వరద బాధితులకు నిర్విఘ్న సేవలు, చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్లు, వద్దులకు కంటి ఆపరేషన్లు, అనాధ పిల్లలను చదివించడం, పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోచింగ్, కాళ్లు లేని వారికి ఉచితంగా కత్రిమ కాళ్ల బహుకరణ, ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం చేయడం వంటి కార్యక్రమాలను ఎలాంటి లాభాపేక్ష, రాజకీయ దురుద్దేశం లేకుండా నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న అయిలి మారుతి టీం సభ్యులందరికీ శుభాశీస్సులు, అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న జయశంకర్ ఫౌండేషన్ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రోత్సాహం అందించవలసిన అవసరం ఉన్నదని వెంటనే వీరి సంస్థను గుర్తించి వీరి కార్యక్రమాలకు తోడ్పాటు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి అంశంలో న్యాయపరంగా జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) అండగా ఉంటుందని తమ సహాయ సహకారాలు, తోడ్పాటు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మాట్లాడుతూ ఈరోజు హాజరైన ప్రతి చెవిటి వారికి ప్రత్యేక డాక్టర్ చే పరీక్షలు అనంతరం వారి చెవిటి శాతం అనుసరించి పరికరాలను తప్పకుండా అందిస్తామని అన్నారు ఈ అవకాశాన్ని ప్రతి చెవిటి వారు వినియోగించు కోవాలని ఈ విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని మేధావులను, నాయకులను, ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు స్వామి యాదవ్, సంయుక్త కార్యదర్శి శిల్పాక నరేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కష్ణ యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాదుని సత్యనారాయణ, జయశంకర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, సభ్యులు చింతకింది రాజు, కొత్తపల్లి రాజు, బోనాల మధు, ప్రవీణ్, ప్రతాప్, మధు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలపై పర్యవేక్షణ ఏది..?

ఇంచార్జి ఎంఈఓలతో నెట్టుకొస్తున్న వైనం

అస్తవ్యస్తంగా విద్య వ్యవస్థ

నవ తెలంగాణ-మల్హర్‌రావు

రెగ్యులర్ మండల విద్యాధికారి పోస్టులు ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నాయి. ఇంచార్జిలతో నెట్టుకొస్తున్నారు. దీంతో విద్యా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. పాఠశాలలపై పర్యవేక్షణ కొరవడడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. భూపాలపల్లి జిల్లాలో మొత్తం 11మండలాలు ఉండగా మొగుళ్లపల్లి మండలానికి ప్రభాకర్, చిట్యాల మండలానికి రఘుపతి ఇద్దరు మాత్రమే రెగ్యులర్ వైద్యాధికారులు ఉన్నారు. మొగుళ్లపల్లి ఎంఈఓ మల్హర్, కాటారం, పలిమేల,రేగొండ మండలాలకు ఇంఛార్జిగా వ్యవహరిస్తున్నారు. చిట్యాల ఎంఈఓ భూపాలపల్లి, ఘనపూర్, టేకుమట్ల, మహముత్తరం, మహాదేవపూర్ మండలాలకు ఇంఛార్జిగా వ్యవహరిస్తున్నారు. కాటారం డివిజన్ లోని మల్హర్, మహాదేవపూర్, పలిమేల, మహముత్తరం, కాటారం ఐదు మండలాలకు ఒక రెగ్యులర్ విద్యాధికారి లేకపోవడం విశేషం.

పదేళ్లుగా కానరాని రెగ్యులర్ పోస్టు...

పదేళ్లుగా మండలానికి రెగ్యులర్ ఎంఈఓ పోస్టు కరువైపోయింది. ఇంచార్జి ఎంఈఓతో నెట్టుకొస్తున్న పరిస్థితి.పదేళ్ల క్రితం ప్రభుత్వ పాఠశాలల్లోని యూపీఎస్ హెచ్ఎంలు ఎంఈఓ పోస్టుల కోసం కోర్టుకెక్కారు.వీరి ఆందోళన సుప్రీం కోర్టుకు చేరడంతో ప్రక్రియ నిలిసిపోయింది. జిల్లాలో 11 మండలాలు ఉండగా కేవలం చిట్యాల,మొగుల్లపల్లి మండలాల్లో ఇద్దరు రెగ్యులర్ ఎంఈఓలు మాత్రమే 450 పాఠశాలలను నడిపిస్తున్నారు.

పర్యవేక్షణ కరువు...

పాఠశాలల నిర్వహణ,ఉపాధ్యాయుల సమయపాలన, విద్యాబోధన, కనీస వసతుల కల్పన, మధ్యాహ్న భోజన పథకం అమలు సక్రమంగా సాగాలంటే ఎంఈఓ పర్యవేక్షణ తప్పనిసరి రెగ్యులర్ ఎంఈఓ లేకపోవడంతో మధ్యాహ్న భోజన పథకం అమలు జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.బిల్లులు సకాలంలో రావడం లేదని, మధ్యాహ్న భోజన నిర్వాహకులు చెబుతున్నారు. మరోవైపు ఎంఈఓ చేయాల్సిన పనులన్నీ తాము చేయడంతో అధికభారం పడుతుందని ఫలితంగా బోధనపై దష్టి పెట్టలేకపోతున్నామని పలువురు హెచ్ఎంలు ఆరోపిస్తున్నారు.

బడిబాట అంతంతే....

ప్రస్తుతం మండలానికి ఇంఛార్జిగా ఉన్న ఎంఈఓ ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో మండల వ్యాప్తంగా ఉన్న 37 ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట తూతుమంత్రంగా కొనసాగుతుంది. రెగ్యులర్ ఎంఈఓ లేకపోవడంతో బడిబాట కార్యక్రమాన్నీ పట్టించుకున్న నాథుడు కరువైయ్యాడు. ఇంచార్జి ఎంఈఓ విధులకు రాకపోవడంతో బడిబాట అంతంతమాత్రంగానే సాగుతోంది.ఇందుకు తోడుగా మండలంలో మొత్తం 132 ఉపాధ్యాయులు పోస్టులను గాను 89 మంది మాత్రమే వర్కింగ్ లో ఉండి మిగతా 43 మంది ఉపాధ్యాయులు వేకేన్సీలో ఉండటంతో విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.

కాంప్లెక్స్ హెచ్ఎంలకు బాధ్యతలు..

ప్రభుత్వం భవిష్యత్‌లో ఎంఈఓ పోస్టులు భర్తీ చేయకుండా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.అదే ఆలోచనతో ఎంఈఓ పోస్టుల భర్తీకి ఆసక్తి చూపడం లేదన్న ఆరోపణలున్నాయి.



ప్రజల పక్షాన పోరాడేదే సీపీఐ(ఎం)

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

సీపీఐ(ఎం)లో భారీగా చేరికలు

నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండలంలోని తీగారం గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు సిపిఎం పార్టీలో చేరడం జరిగింది సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య తెలిపారు ఈ సందర్భంగా వివిధ పార్టీల నుండి చేరిన కలకోట ప్రభాకర్ కలకోట వెంకన్న కలకోట నరసయ్య కలకోట వెంకట నర్సు సింగపురం నరేష్ నర్సింగూస్ సంపత్ మండల మల్లయ్య నర్సింగూస్ కనకచారి .నాంపల్లి మాద్రాజు యాదగిరి నర్సింగ్ రాజు వీరందరికీ సిపిఎం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం రాపర్తి సోమయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం పార్టీ ఒక్కటేనని అన్నారు. ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలకు ఆకర్షితులై తీగారం గ్రామం నుండి వివిధ పార్టీ నుండి పదిమంది చేరడం జరిగిందని అన్నారు. కార్యక్రమంకలకోట ప్రభాకర్ ,కలకోట వెంకన్న, కలకోట నరసయ్య, కలకోట వెంకట్ నర్సు, సింగపురం నరేష్, నర్సింగూస్ ,సంపత్ ,మండల మల్లయ్య ,నర్సింగూస్ కనకచారి, నాంపల్లి మాద్రాజు యాదగిరి ,నర్సింగ్ రోజు,కలకోట నరసయ్య, ఉన్నారు.

మలిదశ ఉద్యమ కెరటం రహీమున్నిసా బేగం..

- ప్రత్యేక రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర
- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్లు దాటినా దక్కని గుర్తింపు
- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా గుర్తింపు దక్కేనా..?

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





ఎగిసి పడుతున్న మలిదశ ఉద్యమంలో నిప్పు రవ్వలా.. సీమాంధ్ర పాలకులపై ధిక్కర స్వరం వినిపిస్తూ ముండ్ల కంచెలను, లాఠీలను, తూటాలను లెక్క చేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమంలో ముందుంటూ పోలీసులు అనునిత్యం వేధిస్తున్నా, భౌతిక దాడులు చేస్తున్నా మొక్కువోని ధైర్యంతో ప్రత్యేక రాష్ట్ర సంకల్పంతో ఉద్యమంలో పాల్గొని రాణి రుద్రమాదేవిగా గుర్తింబడ్డారు రహీమున్నీసాబేగం.

కాంగ్రెస్‌లో ఉంటూనే కేసీఆర్ దీక్షకు మద్దతు..

ఆనాటి అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూనే తెలంగాణ ఆకాంక్షతో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆనాటి ఉద్యమకారుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేస్తున్న దీక్షకు పార్టీలతో సంబంధం లేకుండా మద్దతుగా నిలిచారు. అనంతరం కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ ఆదేశించిన ఉద్యమ కార్యాచరణ అమలు చేయడంలో నిమగ్నమయ్యారు.

సెల్ టవర్ ఎక్కి నిరసన.. మన్మోహన్‌సింగ్ హామీతో విరమణ

ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయకుండా ఆలస్యం చేయడాన్ని తట్టుకోలేని రహీమునిసాబేగం కాకతీయ యూనివర్సిటీలోని సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపింది. నిరసనను రాష్ట్ర నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ రహీమున్నీసాకు ఫోన్ చేసి శ్రీకష్ణ కమిటీ ఏర్పాటు చేస్తున్నాం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విధి విధానాలపై అధ్యయనం చేస్తామని హామీ ఇవ్వడంతో పాటు ఆనాటి ఉద్యమకారుడు కేసీఆర్ నిరసన విరమించు కోవాలని ఆదేశించడంతో సెల్ టవర్ దిగి నిరసన విరమించుకున్న ఘనత రహీమున్నీసా బేగానికి దక్కింది.

సీమాంధ్ర ముఖ్యమంత్రులను అడుగడుగునా అడ్డగింత

ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి రాయినిగూడెం పర్యటనలో నిరసన చేపట్టి ఉద్యమ ఆకాంక్షలను నిరసన రూపంలో సీమాంధ్ర కిరణ్ కుమార్‌రెడ్డికి తెలిసేలా చేసింది రహీమునిసా. మరో సందర్భంలో పరకాలకు కిరణ్ కుమార్‌రెడ్డి వచ్చినప్పుడు నిరసన వ్యక్తం చేసిన రహీమునిసాను ఆనాడు పోలీసులు చీకటి గదిలో బంధించి అడవిలోకి తీసుకెళ్లి ఎన్కౌంటర్ చేస్తామని బెదిరించిన జై తెలంగాణ నినాదం మాత్రం వదల్లేదు. పాలకుర్తికి తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు వచ్చినప్పుడు జై తెలంగాణ నినాదాలతో సభలో నిరసన కార్యక్రమం చేపట్టింది. సిరిసిల్లలో వైఎస్ విజయమ్మ దీక్షలో నిరసన వ్యక్తం చేసినందుకుగాను పోలీసులు మెడ మీద బూటుకాలు పెట్టి ఊపిరాడకుండా చేసిన తీవ్రంగా రక్తస్రావం అవుతున్న బూటు కాళ్లతో కడుపులో తన్నిన స్పహ కోల్పోయేంత వరకు జై తెలంగాణ అనే నినాదంతో గర్జించింది రహీమునిస బేగం. అనంతరం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటే ఏడు గంటల ఆపరేషన్ తర్వాత బతికి బయటపడింది.

ముండ్ల కంచెలు దాటుకుని అసెంబ్లీ ముట్టడి

తెలంగాణ ఉద్యమ సమయంలో అసెంబ్లీ ముందు నాలుగు అంచెల భద్రతతో పాటు ముళ్ళకంపల ఏర్పాటు ఉండేది. అలాంటి నిర్బంధాల మధ్యలో వరంగల్ నుంచి హైదరాబాద్‌కు చేరుకొని అసెంబ్లీ ముందు ఉన్న భద్రత వలయాలను దాటుకొని అసెంబ్లీ ముట్టడించిన వీర వనిత రహీమునిసా అని ఆనాటి ఉద్యమకారులు కొని యాడారు. టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్న మంటతో తోలు ఊడిపోతున్న అసెంబ్లీ ముట్టడే లక్ష్యంగా ముందుకు వెళ్లింది.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా గుర్తింపు దక్కేనా...

తెలంగాణ రాష్ట్రంలో రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉద్యమకారులను గుర్తించి సగర్వంగా గౌరవిస్తాం అని హామీ ఇవ్వడంతో 10ఏళ్ల తర్వాతనైనా తనకు గుర్తింపు లభిస్తుంది.

స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సహకారంతో తనకు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు రహీమున్నీసాబేగం. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఉద్యమకారిని రహీమున్నీసా బేగంకు సముచిత స్థానం లభించాలని ఆమె అభిమానులు, ఆనాటి ఉద్యమకారులు ఆకాంక్షిస్తున్నారు.

మెడికల్ షాప్ యజమాని నరేష్‌కు ఆర్థికసాయం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్
కేసముద్రం మండల కేంద్రంలోని సాయిరాం మెడికల్ స్టోర్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన యజమాని నరేష్‌కు మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.49000 నగదు, జిల్లాలోని మరి కొందరు కెమిస్టులు ద్వారా వచ్చిన రూ.2000 కలిపి రూ.81000 రూపాయలు అందజేశారు.. ఆపదలో వున్న తోటి కేమిస్టను ఆదుకోవడం అందరి బాధ్యత త్వరగా స్పందించి ముందుకి వచ్చి మండల కెమిస్టకు సీనియర్ కెమిస్టు వోలం, సత్యనారాయణ ,బుచ్చిలింగం,ఇతర కెమిస్ట్ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులు ఒలం శ్రీనివాస్, హాషిం అలి, వేణు, సతీశ్,అనిల్,ఏకాంతం,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ- దంతాలపల్లి
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2005-2006 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వేణు మాధవరెడ్డి, నరసింహారెడ్డి, బివి రావు, రవిలతో పాటు ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, కర్ణ సాగర్, అనంతలక్ష్మి, రవి, విద్యార్థులు కొంపెల్లి రామకష్ణ, కోట యకయ్య, మంచల శ్రీ శైలం,తదితరులు పాల్గొన్నారు.

స్కావెంజర్లు లేక పాఠశాలలు అస్తవ్యస్తం

అపరిశుభ్రంగా గదులు, టాయిలెట్స్
స్కావెంజర్ల నియామకంపై స్పష్టత కరువు



నవతెలంగాణ-తొర్రూరు
ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నప్పటికీ స్కావెంజర్లు లేకపోవడంతో ఊడ్చేవారు కరువై అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో సర్కారు బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కొత్త ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం కోట్ల రూపాయలు కేటాయించింది. బడులన్నింటినీ సిద్ధం చేయాలని విద్యాశాఖ ఆధ్వర్యంలో గోడలు గదులకు రంగులు వేస్తూ మరమ్మత్తులు చేస్తూ మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ అందంగా తీర్చిదిద్దారు.

మౌలిక వసతులు సరే..

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పించడం వరకు బాగానే ఉన్నా... ప్రారంభం అనంతరం పరిశుభ్రత గురించి ప్రభుత్వం ఆలోచించింది లేదు. తరగతి గదుల శుభ్రత, మొక్కలకు నీళ్ల, ప్రాంగణాల పరిశుభ్రత, టాయిలెట్స్ క్లీనింగ్ పనులు స్కావెంజర్లకు బదులు గత ప్రభుత్వం మున్సిపాలిటీలు పంచాయతీలకు అప్పగించడంతో పనులు సరిగ్గా జరగడం లేదు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యం, శానిటేషన్ ప్రశ్నార్థకంగా మారింది. విద్యా సంవత్సరం ప్రారంభంలోపే స్కావెంజర్ల వ్యవస్థ పునరుద్ధరణ పై ఒక నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ హామీ నేటికీ నెరవేరలేదు.

పంచాయతీలకు బాధ్యతలు అప్పగించినా...

తొర్రూరు మున్సిపాలిటీ, మండల పరిధిలో 39 ప్రాథమిక, నాలుగు ప్రాథమికోన్నత, 9 ఉన్నత పాఠశాలో మొత్తం 5500 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనుల కోసం గతంలో 40 మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఒకరిని, 40 మందికి పైగా విద్యార్థులు ఉంటే ఇద్దరిని నియమించారు. వారికి నెలకు 2500 రూపాయల వేతనం చెల్లించేవారు. ఈ వేతనంతోనే సదరు కార్మికులు నిత్యం పాఠశాలల ప్రాంగణాలు, గదులు, టాయిలెట్స్ శుభ్రం చేసేవారు. హై స్కూల్ లలో వందలాదిమంది విద్యార్థులకు వీరి సేవలు ఎంతో కీలకంగా ఉండేవి. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం స్కావెంజర్ల వ్యవస్థను రద్దు చేసింది. దీంతో పాఠశాలల్లో పరిశుభ్రత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పై నెట్టింది. అటు తర్వాత వారి నుంచి వ్యతిరేకత పెరగడంతో ఆ బాధ్యతలను మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలకు అప్పగించింది. ఇది వారికి అదనపు భారమే కావడం, ఈ పనులకు అదనపు చెల్లింపులు లేకపోవడంతో కేవలం పాఠశాలల ప్రాంగణాలను శుభ్రం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ బాడుల్లో స్వచ్ఛత ప్రశ్నార్థకంగా మారింది.

స్కావెంజర్లను నియమించాలి : ఏ మురళీకష్ణ, (యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, తొర్రూరు)



స్కావెంజర్లను పునరుద్ధరించే విషయమై ప్రభుత్వం ఇటీవల ప్రకటన చేసిన ప్పటికీ నేటికీ ఎలాంటి నియామకాలు జరిగినట్లు సమాచారం లేదు. ఊడ్చేవారు లేకుండా పాఠశాలలు అపరిశుభ్రంగా మారాయి. వెంటనే స్కావెంజర్లను నియమించాలి. పాఠశాలల్లో బెల్ కొట్టాలన్న, తాళం తీయాలన్నా, గదలు శుభ్రం చేయాలన్న ఎవరూ లేరు. ఇది సరైన పద్ధతి కాదు. మౌలిక వసతులతో పాటు పరిశుభ్రత పాటిస్తేనే విద్యార్థులకు విద్యతో పటు ఆరోగ్యం అందుతుంది.

ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు : గుగులోతు రాము, (ఇన్చార్జి ఎంఈవో, తొర్రూరు)

ప్రభుత్వ బడుల్లో స్కావెంజర్ల నియామకంపై ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. గతంలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఒకరు లేదా ఇద్దరిని నియమించారు. అటు తర్వాత జీపి కార్మికులకు అప్పగించారు. ప్రస్తుతం ఇదే కొనసాగుతుంది.



గిరిజన బాలిక మృతిపై సిబిఐ విచారణ జరిపించాలి

గూగు లోతు కిషన్ నాయక్

నవతెలంగాణ మహబూబాబాద్
గిరిజన బాలిక బానోతు వసంత మృతి పై సమగ్ర సిబిఐ విచారణ జరిపించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని విరిగిన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గూగుల్ కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబాబాద్ లో దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడారు వసంత మతిపై పోలీస్ యంత్రాంగం నెమ్మకు నీరు తినట్టుగా ఉండడం కార్యక్రమం అన్నారు ఉపాధి కోసం హైదరాబాదు వలస వెళ్లిన గిరిజనులకు రక్షణ కరువైందని అన్నారు బాలిక మతి పై పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం మూలంగానే బాలిక మతి చెందిందని అన్నారు అగ్రకులాలకు ఒక న్యాయం దళిత కులాలకు ఒక న్యాయమా అని పరీక్షించారు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గిరిజన మతి విచారకరమన్నారు గిరిజన బాలిక మతిని ఛేదించడంలో పోలీసులు విఫలమయ్యారని తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దుడ్డేల రామ్మూర్తి నాయకులు నిషార్ పోలేపాక వెంకన్న గుంజే హనుమంత వీరన్న కొత్త శ్రీనివాస్ ప్రభాకర్ అంబరీష భూక్య బిచ్చ నాయక్ పాల్గొన్నారు.



-మరిపెడ బంగ్లాలో మరో సారి నకిలీ వైద్యుల పై రాష్ట్ర వైద్య మండలి తనిఖీలు..

- మరిపెడ లో తీరు మారని నకిలీ వైద్యుడు శంకర్ దాదా వీరస్వామి

నవతెలంగాణ -మరిపెడ
జిల్లా వైద్య అధికారులు అనుమతి లేని హాస్పిటల్ తీరు మార్చుకోవాలని గత కొంతకాలంగా హెచ్చరికలు జారీ చేస్తున్న పట్టించుకోకపోవడం హేమమైన చర్య పలువురు ప్రభుత్వ వైద్య వైద్య అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం మరి ఇప్పుడు పట్టణ కేంద్రంలోని ఆర్ఎంపీ డాక్టర్ వీరస్వామి క్లినిక్ లో అధికారులు తనిఖీ నకిలీ వైద్యం బయటపడింది అన్నారు.కార్పొరేట్ ఆసుపత్రి %క్మీజఖ% లో వాడే మీరోపనేం ఇంజక్షన్ ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటంమామూలు జబ్బులకు మీరోపేనేం లాంటి ఆంటిబయోటిక్ వాడితే ప్రజారోగ్యం ఇక గాలిలో దీపమే ముందు రోజే డిప్యూటీ ఉప వైద్యాధికారి తు.తు మంత్రంగా తనిఖీ

వాడిన ఇంజెక్షన్స్, బయో మెడికల్ వేస్ట్ మున్సిపలలిటీ, రోడ్ పైన వేస్తున్న నకిలీ వైద్యులు పర్యావరణం, ప్రజారోగ్యానికి పొంచి ఉన్న మరో ముప్పు15-06-'24 శనివారం వారం రోజున జాతీయ వైద్య మండలి, రాష్ట్ర వైద్యమండలి ఆదేశాల మేరకువైద్య టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు డా.వేములపల్లి నరేష్ కుమార్ మరియు ఆంటీ క్వాకరి బందండా .కొలిపాక వెంకటస్వామి,

బృందం మరిపెడ బంగ్లా లోని ప్రథమ చికిత్స కేంద్రాలను మరో సారి తనిఖీ చేయడం జరిగింది

నకిలీ వైద్యుడు వీర స్వామి ఎటూవంటి విద్యార్హత లేకుండా ఎంబీబీఎస్ వైద్యుని స్థాయిలో ఉమశంకర్ క్లినిక్ ఏర్పాటు చేసి ప్రజలకు వచ్చి రాని చికిత్స చేస్తూ మోసం చేస్తున్నట్టు గుర్తించారు, చిన్న పాటి జబ్బులకే మీరోపేనేం, పీపారాసిలిన్ లాంటి కార్పొరేట్ హాస్పిటల్స్ ఐసీయూ లో వాడే ఇంజెక్షన్స్ తరచుగా ఇస్తున్నట్టు గుర్తించారు.

ఆలా అవసరం లేని ఆంటిబయోటిక్ లు వాడడం వలన రోగ నిరోధక శక్తి తగ్గడం తో పాటు రేపు ఏదైనా తీవ్రమైన సమస్య వస్తే ఎటువంటి ఆంటిబయోటిక్ ఇంజక్షన్ పని చేయదని, రోగ నిరోధక శక్తి దెబ్బ తిని దానితో రోగి ప్రాణం పోయే అవకాశాలు ఎక్కువ అని తెలంగాణ వైద్యం మండలి పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా నరేష్ కుమార్ తెలియ చేశారు.సదరు నకిలీ వైద్యుడు ఖమ్మం లోని వివిధ హాస్పిటల్స్ లో మెడికల్ ప్రాక్టీషనర్ గ పని చేసినట్టు బోర్డు సైతం పెట్టుకున్నాడు, ఇవన్నీ ముందు రోజే డిప్యూటీ %ఎఎ్రశీ% తనిఖీ నిర్వహించి వెళ్లారని వారు ఎటువంటి నిబంధన ఉల్లాంఘనా గుర్తు పట్టలేదని సదరు నకిలీ వైద్యుడు వీర స్వామి తెలియ చేయడం గమనార్హం,

అంటే తనిఖీ అనేది ఎంత తు తు మంత్రంగా సాగిందో ఇదే సాక్ష్యం గ తెలుస్తోంది.నకిలీ వైద్యుడు వీర స్వామి పైన %చీవీజ% చట్టం 34,54 ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీస్కోనున్నట్లు వైద్య మండలి అధికారులు తెలియ చేసారుగత వారం తనిఖీ జరగడం తో అధికారులు వస్తున్నట్టు తెలుసుకున్న నకిలీ వైద్యులు శంకర్, వెంకన్న , నాగేశ్వర్ రావు లు వారి ప్రథమ చికిత్స కేంద్రాలలో గతం లో వాడిన బెడ్స్, %క్మీజ% స్టాండ్స్ , ఆపరేషన్ సంబంధించిన సామానులు తొలగించారు. హెచ్ ఆర్ డి ఏ (హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ వరంగల్) ప్రెసిడెంట్ డా.కొలిపాక వెంకటస్వామి మాట్లాడుతూ

కొన్ని ప్రథమ చికిత్స కేంద్రాలు అధికారులు వస్తున్నారని తెలుసు కొని గతం లో వాడిన ఇంజెక్షన్స్, ఇతర బయో మెడికల్ వేస్టేజ్ మున్సిపాలిటీ చెత్త లో వేయడం, రోడ్ ప్రక్కన చెత్తలో వేయడం , ఇంకొందరు కాల్చడం లాంటివి చేస్తున్నారని ఇందువల్ల పర్యావరణం ముప్పుతో పాటు , వర్షాకాలం వల్ల మరిన్ని సాంక్రమిక వ్యాదులు ప్రభలి చుట్టూ ప్రక్కల ప్రజలకి ఆరోగ్య సంభందించిన ఇబ్బందులు తలెత్తూ తాయని తెలియ చేసారు.

మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలసిన నూతన జిల్లా కలెక్టర్ దివాకర

నవతెలంగాణ -ములుగు
జిల్లా నూతన కలెక్టర్ గా దివాకర టిఎస్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ను ఆదివారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మంత్రి కి పూల మొక్కను ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

లయన్స్ క్లబ్ సహకారంతో బస్సు షెల్టర్ ప్రారంభం

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు
మండలంలోని కాచికల్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి సహకారంతో బస్సు షెల్టర్‌ను ప్రారంభించినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తెలిపాడు కాచికల్ గ్రామంలో పొందూరు గీతారెడ్డి రాజేందర్ రడ్డి 50వ వివాహ ఉత్సవ సందర్భంగా లక్ష రూపాయల వ్యయంతో బస్సు షెల్టర్ నిర్మించి ఆదివారం ప్రారంభించే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో పుట్టి పెరిగి ఇతర గ్రామంలో స్థిరపడినప్పటికీ గ్రామాభివద్ధి లక్ష్యంగా కుందూరు గీతారెడ్డి రాజేందర్ రెడ్డిల వివాహ వాత్సవ సందర్భంగా ఈ కాచికల్ గ్రామంలో రుణం తీర్చుకోవడం కోసం ఒక లక్ష రూపాయల వ్యయంతో బస్సు షెల్టర్ ను నిర్మించినట్లు తెలిపారు పుట్టి పెరిగినందుకు గ్రామ అభివద్ధిలో పాలుపంచుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షుడు గంజి విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ బస్సుషెల్టర్‌ను ప్రారంభించిన టు తెలిపారు ప్రయాణికులకు ఎండలో నిలబడకుండా వర్షంలో తడవకుండా కాచికల్ గ్రామస్తుల అభివద్ధి లక్ష్యంగా ప్రజలకు అనుకూలంగా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించి శాలువతో ఘనంగా మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి అభినందించారు అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారు ఎమ్మెల్యే మురళి నాయక్ ను శాలతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వపు జిల్లా గవర్నర్లు పొందూరు రాజేందర్ రెడ్డి లక్ష్మీనరసింహ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షుడు గంజి విజయపాల్ రెడ్డి సెక్రటరీ పెరుమాండ్ల రమేష్ కోశాధికారి శ్రీనివాస్ ఆర్కే లైన్ శారద జడ్పీ వెంకటేశ్వర్లు రేగురి వెంకన్న డాక్టర్ యాదగిరి రడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ జిల్లా నాయకులు బాలాజీ నాయక్ లక్ష్మారెడ్డి మద్ది రాజేష్ కొంపల్లి శ్రీశైలం యాదవ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి ప్రకాష్ నాయకులు దేవేందర్ రెడ్డి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఈ సారైన రామారావు కు నామినేటేడ్ పదవీ దక్కేనా?

-పదేళ్ల తరువాత అధికారంలోకి రావడంతో అధిష్టానం పై ఆశలు
-వివాదరహితుడు,కష్టపడే మనస్తత్వం కలిగిన రామారావు



నవతెలంగాణ-గార్ల
ఎన్నికల అనంతరం క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ లో నామినేటడ్ పదవులు భర్తీ చేస్తామని సియం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు మార్లు ప్రకటించడంతో మండల కాంగ్రెస్ నాయకులలో నామినేటడ్ పదవుల సందడి మొదలైందని చెప్పవచ్చు.పదేండ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తమకు పదవీ దక్కుతాయని భావిస్తున్న అ పార్టీ నాయకులలో ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ఒకరు.

-రామారావు రాజకీయ నేపథ్యం

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ధనియాకుల రామారావు బిసి కులం లోని యాదవ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి.1998-2001 వరకు ఎస్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షులు గా,2001-2005 లో మండల యూత్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహించారు.2006-2011 వరకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా,2014-2019 వరకు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షులు గా పని చేసి 2019 నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా కొనసాగుతున్నారు.

గత ఇరవై ఎనిమిది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో కీలకమైన పదవీ లో పని చేస్తున్న రామారావు గోపాలపురం ప్రాంతంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న సమయంలో కూడా తన సతీమణి రాజకుమారి ని మొదటగా వార్డు సభ్యురాలుగా, ఎంపిటీసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ని విజయ కేతనం ఎగుర వేయడం లో కీలకంగా వ్యవహరించారు.గత బిఆర్ ఎస్ పార్టీ పాలన లో మండలంలో సరైన నాయకులు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు లకు నాయకత్వం వహించి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ,పలు కుటుంబాలను పార్టీ లో చేర్చుకోవడం లో నాయకులు, క్యాడర్ లకు అండగా నిలిచి పెద్దన్న పాత్ర పోషించారు.

-ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి మోజార్టీ రావడం లో కృషి

ఇటివల జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి అధిక మోజార్టీ తీసుకురావడం లో రామారావు కృషి చాలా ఉందని చెప్పవచ్చు.నైరాశ్యం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ని గ్రామా గ్రామాన విస్తరించడానికి రచ్చబండ, భారత్ జోడో యాత్ర ఉద్దేశ్యం,ఆరు గ్యారంటీ పథకాల ఇంటి ఇంటికి తీసుకువెళ్ళడం, నిరసనలు,ధర్నా లు,అందోళన లు చేపట్టి కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవాన్ని తీసుకురావడం లో రామారావు కీలక పాత్ర పోషించారు.ఎన్నికల ఫలితాలను బట్టి నామినేటడ్ పదవులు ఇవ్వాలని భావిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం అలోచన లకు రామారావు నాయకత్వంలో ఇటివల అసెంబ్లీ ఎన్నికల్లో కోరం కనకయ్య కు 10 వేల ఓట్లు,పార్లమెంటు ఎన్నికలలో బలరాం నాయక్ కు 11 వేల ఓట్ల మోజార్టీ తీసుకురావడం లో రామారావు వ్యుహత్మాకంగా వ్యవహరించారు.

28 ఏండ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ కి నిబద్ధతతో పని చేస్తున్న రామారావు బిఆర్ ఎస్ హయాంలో ఆక్రమ కేసులు, బెదిరింపు లకు గురి చేసిన, నీతి, నిజాయితీగా ఉంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచారు.రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ త్వరలో కేటాయించనున్న నామినేటడ్ పదవులలో మండలం నుండి రామారావు కు రాష్ట్ర, జిల్లా, నామినేటడ్ పదవులలో ఒకటి కేటాయించి రామారావు కు సముచితమైన స్థానం కల్పించాలని మండల ప్రజలు, రాజకీయ విశ్లేషకులు, అ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిష్టానాన్ని కోరు తున్నారు. సుమారుగా మూడు దశాబ్దాల కాలం నుండి కాంగ్రెస్ పార్టీ లో వివిధ స్థాయిలలో పని చేస్తూ,అఖిలపక్ష పార్టీ లతో కలిసి పోరాటాలు చేస్తూ కీలకంగా వ్యవహరిస్తున్న రామారావు కు ఈ సారైన నామినేటడ్ పదవీ దక్కుతుందని ఆశిద్దాం.

ఘనంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తొర్రూరు
తొర్రూరు పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 1985-1986 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తమ చిన్ననాటి మిత్రులలో గతించిన 20మందిని గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి అంజలి ఘటించారు. పూర్వ విద్యార్థుల్లో డాక్టర్లు, ఉపాధ్యాయులు, పోలీస్ శాఖలో ఉద్యోగం, వ్యాపారం చేస్తున్నవారు ఇతర వత్తులలో ఉన్న వారు పాల్గొన్నారు. హాజరైన పూర్వ విద్యార్థులు సభలో తమను పరిచయం చేసుకుంటూ తాము చదివిన రోజులలోని తీపి గుర్తులను,ఉపాధ్యా యులతో పడిన చివాట్లు, చిలిపి ఆటలను అన్ని మధుర స్మతులను గుర్తు చేసుకుని తోటి వారితో అనుబంధాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పెరుమండ్ల రవి గౌడ్ మారిపెల్లి వెంకన్న, జి దయాకర్‌రెడ్డి, డా.సోమశేఖర్, కష్టారావు రామ్మోహన్‌రెడ్డి, పులి నవీన్ సోమనర్సయ్యచారి, వీరన్న వీరసోములు,ఇమ్మడి రాము, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులు ఐకమత్యంగా ఉండాలి

కేసముద్రం స్టేషన్ హైస్కూల్ రిటైర్డ్ హెచ్ఎం స్వరాజ్ బాబు

నవతెలంగాణ కేసముద్రం రూరల్
పూర్వ విద్యార్థులు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ ఐకమత్యంతో ఉండాలని కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు స్వరాజ్ బాబు అన్నారు. కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ 2003-04 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని స్థానిక వీసీబీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. 20 ఏళ్ళ తర్వాత కలిసిన తమ స్నేహితులతో జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం స్వరాజ్ బాబు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇలాంటి సమ్మేళనం ద్వారా కలుసుకొని ఒకరికొకరు సహాయసహకారాలు అందించుకోవాలని సూచించారు. పాజిటివ్ దక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందని అన్నారు. అనంతరం రిటైర్డ్ హెచ్ఎంతోపాటు ఆ బ్యాచ్ కు బోధించిన ఉపాధ్యాయులు వంగ దుర్గాప్రసాద్, ఉప్పలవీరయ్య, శ్రీనివాసాచారి, ఎం.రామానుజాచారి, శాలువా వెంకటయ్య, పెండెం రాజవీరు, రమేష్ రెడ్డి, నజీరొద్దీన్, టి.నమ్మాళ్ వార్, జి.వెంకటేశ్వర్లు, బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి, రిజ్వాన, సాయిలు, బండారు మధు ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎండీ.రజాక్, చేతి సంతోష్, ఎండీ.రహేమాన్, కొండ శ్రీను ,రాజు, మిర్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మున్నూరు కాపులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాద్ పటేల్
మున్నూరుకాపు మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- ములుగు (కన్నాయిగూడెం)
మున్నూరు కాపులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో ఎదగాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్ల ప్రసాద్ పటేల్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ఆదివారం రోజున మున్నూరుకాపు సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు.ములుగు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలం కమిటీని ఎన్నుకోన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్నూరుకాపు రాష్ట్ర ప్రధానకార్యదర్శి వల్లాల ప్రసాద్ రావు హాజరు అయ్యారు. అనంతరం మండల మున్నూరుకాపు కులబాంధవుల ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులుగా గూర్రేవుల గ్రామానికి చెందిన బొగ్గుల భాస్కర్ పటేల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా అదే గ్రామానికి చెందిన ఆకుతోట మధూకర్ పటేల్ ను ఎన్నుకున్నారు.అనంతరం ఇరువురు మాట్లాడుతూ తమ మీద ఉన్న నమ్మకంతో తమకు మండల కమిటీలో బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర నాయకులు మరియు మండల మున్నూరుకాపు కులబాంధవులకు కతజ్ఞతలు తెలిపారు. మండలంలో కావొచ్చు జిల్లాలో కావొచ్చు రాష్ట్రంలో కావచ్చు ఎక్కడైనా మున్నూరుకాపు సంఘం అభివద్ధికి

తమ వంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ ఆది కోటేశ్వరరావు పటేల్, సంయుక్త కార్యదర్శి గణేష్ పటేల్, భద్రాచలం నియోజకవర్గ కో ఆర్డినేటర్ దనాపనేని వెంకటేశ్వర్లు పటేల్, నూగురు వెంకటాపురం మున్నూరుకాపు సంఘం మండలం అధ్యక్షులు జక్కుల శ్యామ్ పటేల్, వివిధ గ్రామాల మున్నూరుకాపు సోదరులు పాల్గొన్నారు.

గోదావరి నదిలో యువకుడు గల్లంతు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



వరంగల్ పట్టణానికి చెందిన గరికపాటి అఖిల్(19)గా కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు గోదావరిలో ఆదివారం గల్లంతయ్యాడు. సమాచారం తెలుసుకున్న కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ గోదావరి తీరానికి చేరుకొని బోటులో స్వయంగా గల్లంతైన ప్రాంతాన్ని పరిశీలించారు. గోదావరిలోకి దిగి స్థానిక జాలారులకు తగు సూచనలు చేశారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సాయంత్రం వరకు గల్లంతైన వ్యక్తి ఆచూకీ లభించలేదు.

నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం

నవతెలంగాణ -తాడ్వాయి



ఎన్ఐటి సూరత్కల్ కర్ణాటకలో సీటు సాధించిన ఉరటం గ్రామపంచాయతీ పరిధి లోని కొత్తూరు (జంపంగవాయి) గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి అనుముల శ్రీకాంత్‌కు గ్రామ స్తులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలు కప్పి సన్మానించి, రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నుండి కానీ, దాతలు ఎవరైనా కానీ సహాయం చేయాలని కోరారు. వారు 8985056970 నెంబర్ కు ఫోన్పే గాని గూగుల్ పే గాని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడారి రామస్వామి, దేవులపల్లి రాజయ్య, సీతక్క యువసేన అధ్యక్షులు చేర్ప రవీందర్, పోలే బోయిన రాంబాబు, జాలిగాపు జంపన్న, మాల సతీష్, వీరెల్లి శశిధర్ రెడ్డి, గంగారపు శీను, కుర్రి భాస్కర్, దేవలపల్లి వెంకన్న, పాల్గొన్నారు.



విగ్రహ ఏర్పాటును అడ్డుకోవాలి : తుడుందెబ్బ

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని గంపోని గూడెం క్రాస్ రోడ్డు వద్ద నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న విగ్రహం ఏర్పాటు ప్రక్రియను అధికారులు అడ్డుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్ అన్నాడు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎలాంటి అనుమతులు పొందకుండా విగ్రహ ఏర్పాటు ప్రయత్నం చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఏదైనా విగ్రహం రోడ్ల పై ఏర్పాటు చేయాలంటే స్థానిక కలెక్టర్ మరియు ఆర్ అండ్ బి వారి అనుమతి తీసుకోవాలని అటువంటివి అనుమతులు ఏమి తీసుకోకుండా విగ్రహ ఏర్పాటుకు పూనుకోవడం ఎంత వరకు సమంజసమని శ్రావణ్ ప్రశ్నించాడు.నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న విగ్రహ ఏర్పాటు ను అడ్డుకోవాల్సిన స్థానిక అధికారులు, విగ్రహ ఏర్పాటు కు సహకరించడం దారుణం అని విగ్రహ ఏర్పాటు ప్రక్రియ ను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశాడు. లేని పక్షంలో విగ్రహ ఏర్పాటు కు సహకరించే అధికారుల పై తమ సంగం ఆధ్వర్యంలో ఉన్నత అధికారుల కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించాడు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శులు చింత కష్ణ, పాయం జానకి రమణ, మడకం చిట్టి బాబు , జిల్లా ఉపాధ్యక్షులు ఎట్టి రాజ బాబు, సిద్దబోయిన సర్వేశ్, కోరేం మొగిలి తదితరులు పాల్గొన్నారు.



పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

రైతుల పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని కార్మికుల సమస్యలు నెరవేర్చాలని సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొమరం భీం గ్రామంలో ఆదివారం మల్లికార్జునరావు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. రైతులు ఎన్నో సంవత్సరాల నుండి సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని మంచినీటి విద్య సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అంతర్గత రోడ్లు, గ్రామంలో పాఠశాల భవనం నిర్మించాలన్నారు. వర్షాకాలంలో గిరిజనులకు రక్షణ కల్పించడానికి తగు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని సివిల్ సప్లై కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం వారికి పెరిగిన జీతాలు అమలు చేయాలని వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నాసర్ వెల్లండి కొమురయ్య బిక్షపతి బాబు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ పాండేషన్

మండల అధ్యక్షుడిగా రాజ్ కుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రొపెసర్ జయశంకర్ పాండేషన్ మండల అధ్యక్షుడుగా గుగ్గిళ్ల రాజ్ కుమార్ ను నియామకం చేసినట్లుగా పాండేషన్ చైర్మన్ అయిలి మారుతి,వైస్ చైర్మన్ ఒరుగంటి సాగర్ లు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.గతంలో రాజ్ కుమార్ చేసిన స్వచ్ఛంద సేవకార్యక్రమాలను గుర్తించి ఈ పదవి అప్పజెప్పినట్లుగా తెలిపారు.పాండేషన్ ఆదేశాలు పాండేషన్ సేవకార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు.

ఎంపీడీవో ఆఫీస్ అటెండర్ మృతి

ఎంపీపీ, జేడ్పీటీసీ, ఎంపీడీవో పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న మచ్చ చంద్రయ్య ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ రాణీ బాయ్ జెడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు ఆకుతోట సుధాకర్ చల్ల రమణ, సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి కార్యాలయ సిబ్బంది మృతుడి కుటుంబానికి సంతాపం తెలిపారు.

మృతుల కుటుంబానికి 'చల్లా' పరామర్శ

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

కాటారం, మహాదేవపూర్ మండలాలలో పలువురు మతుల కుటుంబాలను బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి పరామర్శించారు. కాటారం మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గడ్డం చంద్రు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్త నిరంజన్ గారి తల్లి ఆదివారం ఉదయం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మహాదేవపూర్ ఎంపీడీవో ఆఫీస్ అటెండర్ మచ్చ చంద్రయ్య ఆదివారం ఉదయం మరణించగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం వ్యక్తం చేశారు.

రుద్రారం రజక సంఘం అధ్యక్షుడిగా నాగరాజు

నవ తెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామ రజక సంఘం అధ్యక్షుడుగా నస్పురి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలో ఉన్న రజక కుటుంబ సభ్యులు సమావేశం నిర్వహించారు.పలు అంశాలపై చర్చించారు. అనంతరం రజక సంఘం గ్రామశాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా నస్పూరి నాగరాజు,ఉపాధ్యక్షుడుగా: నస్పురి తిరుపతి,కోశాధికారిగా :శ్రీరాముల ప్రశాంత్,గౌరవ అధ్యక్షుడుగా శ్రీరాముల శంకర్, కార్యదర్శిగా కంచర్ల రాజు,ప్రధాన కార్యదర్శిగా నస్పురి సారయ్య,ముఖ్య సలహాదారులుగా జంగపెల్లి దేవేందర్,ఐటి పాముల రాము,తిరుపతి,మామిండ్ల నాగరాజు లను ఎన్నుకున్నారు.

భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



భవిష్యత్తులో సమరశీలి పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు స్పష్టం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐఎం ఆధ్వర్యంలో ఈనెల 14, 15 తేదీలలో జిల్లా స్థయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. రాజకీయ శిక్షణ తరగతులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన ప్రజలందరికీ సిపిఐ ఎం పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివద్ధికి పోరాటాలు చేస్తాంమని,జిల్లాలో రైల్వే మార్గం కోసం కేంద్ర ప్రభుత్వ మీద ఒత్తిడి పెంచుతాం. పార్లమెంటులో మా వానిని వినిపిస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న సమస్యలపై దశల వారి పోరాటాలు చేస్తాంమని, బీఈడీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల కోసం ఉద్యమాలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు .రాజయ్య, గుర్రం దేవేందర్, ప్రీతి, శ్రీకాంత్, రమేష్, శేఖర్, లక్ష్మి రాగిణి, మహేందర్, రాజేందర్, నరేష్ పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయాలి

అనగంటి వెంకటేష్ డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-గోవిందరావుపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఆదివారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ)జిల్లా కమిటీ సమావేశం మండలంలోని పసర గ్రామంలో జిల్లా అధ్యక్షులు బి.సంజీవ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్ ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఎన్నికల హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు అన్నింటికి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు .ఎన్నికల కోడ్ ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా లక్షలాదిమంది నిరుద్యోగుల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని ఉద్యోగ నియమకాలను చేపట్టాలన్నారు.ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భతి ఐదువేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేయడంతో తీవ్రమైన ఇబ్బందులుపడ్డారు .కాబట్టి నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా నిరుద్యోగ యువతకు పారదర్శకంగా ఉద్యోగాల నియమకాలు చేపట్టాలన్నారు.అదేవిధంగా గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇవ్వలేదని,ఉద్యోగ నియామక పత్రాలు అందుకొని దాదాపు నాలుగునెలలు గడుస్తున్నా వారికి పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సంజీవ, ప్రవీణ్, నాయకులు పూనం క్రిష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేస్తా

ములుగు జిల్లా నూతన కలెక్టర్ దివాకర

నవతెలంగాణ-ములుగు



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడానికి కషి చేస్తానని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.ఆదివారం కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కు జిల్లా అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో దివాకర్ టిఎస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి , ఆర్డీవో సత్యపాల్ రెడ్డి కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ది దారునికి అందేవిధంగా కషి చేస్తానని తెలిపారు. త్వరలో శాఖలు వారిగా సమీక్ష నిర్వహిస్తానని, జిల్లా అధికారుల సమన్వయంతో ములుగు జిల్లాలో అభివద్ధి లో అగ్రస్థానంలో నిలిపేందుకు కషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా లోని అధికారులు నిత్యం ప్రజలకు అందుబాట్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కషి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజకుమార్, డిపిఆర్ఓ ఎండి రఫీక్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపమా..అన్నగారి విగ్రహామా..?

వివాదాలకు దారి తీస్తున్న విగ్రహా ఏర్పాటు ప్రయత్నం

దశాబ్దం దాటినా ఏర్పాటుకు నోచుకొని అమరవీరుల స్థూపం

నవతెలంగాణ-మంగపేట



ఓ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామంటే అది మనలో సామాజిక స్ఫూర్తిని కలిగించేదో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేదో చారిత్రక వైభవాన్ని తెలిపేదో అయి వుంటుంది. ఇలా ఏదో ఒక వైశిష్ట్యాన్ని విశిష్టతను కలిగి భావి తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుంది. అలా స్మతి చిహ్నంగా ఓ విగ్రహాన్ని నిలుపుదామని కొంత మంది చేస్తున్న ప్రయత్నం వివాదానికి దారితీస్తుంది.

మంగపేట మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్ రోడ్డు వద్ద గల ప్రధాన కూడలిలో ఓ సామాజిక వర్గానికి చెందిన కొంతమంది నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కొన్నేండ్లుగా విఫల యత్నాలు చేస్తున్నారు. గతంలో ఓసారి విగ్రహా ఏర్పాటుకు యత్నించి భంగపడ్డారు కూడా. ఈ భంగపాటుకు కారణం ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టాపన చేయాలని చూస్తున్న ప్రదేశంలో దశాబ్దం క్రితం తెలంగాణ అమర వీరుల స్తూపం ఉండేది. కాగా దశాబ్దం క్రిందట జరిగిన ఓ లారీ ప్రమాదంలో స్థూపం కూలిపోయింది. ఆనాడు ఉన్న టీఆర్ఎస్ మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేస్తున్న నాయకులు నూతన అమర వీరుల స్థూపం నిర్మాణానికి కోసం స్థూపం కూలడానికి కారణమైన వారి నుండి నష్ట పరిహారం కూడా వసూలు చేశారు. ఏ కారణం చేతనో ఆ నాటి నుండి నేటి వరకు ఆ స్థూపం నిర్మాణానికి నోచుకోలేదు. కాగా ఇటీవలి కాలంలో ఓ సామాజిక వర్గం నాయకులు అమర వీరుల స్థూపం కూలిన ప్రదేశంలో తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటిన మహా నటుడు, ప్రజా నాయకుడు నందమూరి తారకరామారావు విగ్రహం ఏర్పాటు చేయాలనుకోవడం వివాదాలకు కారణం అవుతుంది. తెలంగాణ వాదులు ఆ ప్రదేశంలో ఎప్పటికైనా అమర వీరుల స్తూపం మాత్రమే ఏర్పాటు చేయాలని వేరే విగ్రహం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రదేశంలో తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా భావించే అమర వీరుల స్థూపం నిర్మించాలని భావిస్తున్నారు. ఈ విషయంలో ఎన్టీఆర్ విగ్రహం స్థాపించాలనుకునే వర్గానికి బిఆర్ఎస్ నాయకులకు మధ్య వాదోపవాదాలు జరుగుతున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ విగ్రహ స్థాపనకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అమర వీరుల స్తూపం కోసం ఏర్పాటు చేసుకున్న స్థలం వద్ద స్థాపించాలని అనుకోవడం తగదని బిఆర్ఎస్ జిల్లా నాయకత్వం భావిస్తున్నట్టు తెలిసింది. అమర వీరుల స్తూపం నిర్మాణ స్థలంలో కాకుండా మరో మంచి ప్రదేశంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని అందుకు పూర్తి సహకారం అందిస్తామని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెబుతునట్టు వినికిడి. మైత్రిని కూర్చాల్సిన ఒక విగ్రహ ప్రతిష్ఠాపన వివాదాలకు దారి తీయడం సబబుగా లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరులైన వారి ఆత్మ బలిదానాలకు ప్రతి రూపంగా నిర్మించుకున్న అమరుల స్థూపం వద్ద వారి స్మారక చిహ్నం వుండడమే సమంజసమని ప్రజలు మాట్లాడుకోవడం గమనార్హం.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జోసఫ్

కామాంధుడి దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిపై ఫోక్సో చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ డిమాండ్ చేశారు. ఆదివారంజయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో ఆరు సంవత్సరాల బాలికపై జరిగిన అత్యాచార, హత్య ఘటనకు నిరసిస్తూ నిందితుడి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరేల్ల జోసెఫ్ మాట్లాడుతూ.... పెద్దపల్లి జిల్లాల్లో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ ఉపాధి కోసం రైస్ మిల్లులో పనిచేస్తూ జీవనం గడుపుతున్న వ్యక్తి అభం శుభం తెలియని ఆరు సంవత్సరాల పసిపాపను తల్లి పక్కనే పడుకున్న పసిపాపను తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని వెంటనే ఉరి తీయాలని అంబేద్కర్ సెంటర్ వద్ద నిందితుడి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ నిరసన తెలియజేశారు. తెలంగాణలో ఇదివరకు కూడా అనేక ఘటనలు జరిగిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు విహరిస్తుంది అని పసిపాపలు ఎంతమంది తన ప్రాణాలను పోడగొట్టుకుంటారని ప్రభుత్వంపై మండిపడ్డారు. వెంటనే నిందితుడిపై ఫోక్సో చట్టం ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పోతుల పవన్, పంగ మహేందర్, జడల రాజేశ్వరి, గోలి లావణ్య, రేవెల్లి రాధిక, కసర బోయిన ఓంకార్, మాతంగి దిలీప్, ఇందారపు అరవింద్, చల్లూరి రక్షిత పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తాం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసే ప్రజలకు చేరువ చేస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేస్తున్న 2017 బ్యాచ్ కి చెందిన రాహుల్ శర్మను ప్రభుత్వం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టరు కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల జిల్లా అధికారులు ఆయా శాఖకు సంబంధించిన నివేదికలు అందచేయాలని తెలిపారు. త్వరలో శాఖలు వారిగా సమీక్ష మిర్వహిస్తానని తెలిపారు. అందరం సమన్వయంతో పని చేసి జిల్లాను అభివద్ధి లో మోడల్ గా నిలిపేందుకు కషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లాను అభివద్ధి పథంలో నడిపించేందుకు కషి చేస్తానని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాల ప్రజలకు చేరువ చేస్తామని చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతానని తెలిపారు. సిరిసిల్లలో ఆసిస్టెంట్ కలెక్టర్ గాను, నల్గొండ, వికారాబాద్ జిల్లాల్లో అదనపు కలెక్టర్ గా పనిచేశానని, వికారాబాద్ నుండి కలెక్టర్ గా భూపాలపల్లి జిల్లాకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేస్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు

ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమాకారులు ఉద్యమకారుల ఫోరం (టఫ్)జిల్లా అధ్యక్షులు గట్టయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో అధ్యక్షులు సట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టఫ్) జిల్లా అధ్యక్షులు ఏ గట్టయ్య హాజరై మాట్లాడారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరిన రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ కార్య దీక్షత ను అభినందిస్తూ తీర్మానం చేశారు. ఉద్యమ కార్యాచరణ లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేయాలని తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్య సమర యోధులుగా గుర్తించి.. ప్రభుత్వం వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని టఫ్ జిల్లా అధ్యక్షులు గట్టయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ గుర్తించి,10వేల కోట్ల బడ్జెట్ నిధితో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని,పోలీస్ కేసులు ఉన్నవారితో పాటు,ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టఫ్ ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్,ఉద్యమ నాయకులు జాగతి మహేష్, ఛాగర్ల రవీందర్, నలబుగ ధర్మయ్య,జనగామ పోచయ్య, అక్రమోద్దీన్, ఈర్షాద్ ఖాన్,జాడి గట్టయ్య ఆన్కారి ప్రభాకర్,పిడుగు సమ్మయ్య,చంద్రయ్య,మల్లయ్య,లింగాల కోటేశ్,పోత రమేశ్, బుద్ధ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు లో పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో రెండు దశాబ్దాల తర్వాత పదవ తరగతి పూర్తి చేసుకున్న బాల్యమిత్రులు మళ్లీ కలుసుకోవడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి.ఈ సందర్భంగా పాఠశాలలో తాము చదువుకున్న రోజుల్లో ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులతో గడిపిన అనుభవాలను,ఒకరికొకరు నెమరు వేసుకునీ,యోగ క్షేమాలు తెలుసుకున్నారు.విద్యార్థులందరూ తమకు విద్యాబోధన చేసిన గురువులను శాలువాలు మెమొంటోలతో ఘ నంగా సత్కరించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా బుద్ధులు నేర్పి తాము సమాజంలో గౌరవంగా నిలబడేందుకు దోహద పడిన పాఠశాల తెలిపారు. అనంతరం ఆటపాటలతో సభ ప్రాంగణ మంతా మారుమ్రోగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, సామంతుల వీరయ్య,మార్క బాలరాజు,దేసు సతీష్,శ్రీనివాస్, పోతార్ల సతీష్ ,రాచకొండ సాంబయ్య,జమ్మా నాయక్, సంపత్, సూర్యకుమారి, అరుణ, పూర్వ విద్యార్థులు జీడి రాజ్ కుమార్, ముత్యాల రమేష్, గుంటీ నరేష్, మోరె కుమార్,గండు మహేందర్, ఎర్రగొళ్ల రాజు, పసుల సతీష్, రవీంద్ర చారి,మొగిలి,తరాల రమేష్,స్రవంతి, రజిత, భాగ్యలక్ష్మి సరిత, మమత, స్వప్న, భాగ్యలక్ష్మి, సజన, అరుణ పాల్గొన్నారు.